# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



రిపోర్టర్లు కావలెను

ప్రజా గొంతుక ఛానెల్ లో రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలకు రిపోర్టర్లు కావలెను.

అనుభవం ఉండి సమస్యల పక్షాన నిలబడే వారికి ప్రాధాన్యత

ప్రజా గొంతుక

CONTACT

9948686969

9676333440



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :మంగళవారం 25 మార్చ్ 2025

DIGITAL EDITION


## కేటీఆర్ క్షమాపణచెప్పాలి



ప్రజా గొంతుక డెస్క్ యావత్ హిందూ సమాజానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బేషరతుగా క్షమాపణలు చెప్పాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమ డిమాండ్ చేశారు.కేటీఆర్ కు అక్షింతలకు, తలంబ్రాలకు తేడా తెలియదని, అయోధ్యలో ఉన్న బాల రాముడికి, సీతారాముల వారికి తేడా తేలియదని ఎద్దేవా చేశారు. అయోధ్య అక్షింతలను రేషన్ బియ్యంతో పోల్చి, హిందువుల మనోభావాలను దెబ్బతీసిన కేటీఆర్ హిందు సమాజానికి బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు. అలాగే కేటీఆర్ కు రంజాన్ వచ్చినప్పుడు ముస్లింలను శాంతి పరచాలి కాబట్టి హిందు దేవుళ్లను కించపరచాలి అనే ఆలోచన వస్తుందని మండిపడ్డారు. ఎప్పుడు రంజాన్ వచ్చినా అప్పుడు కేసీఆర్ , కేటీఆర్, కాంగ్రెస్ నాయకులు హిందుత్వం మీద, బీజేపీ మీద పడతారని దుయ్యబట్టారు.ఎన్నికల సమయంలో ముస్లింల ఓట్లు గంపగుత్తగా దండుకునే రాజకీయ కుట్రతో హిందుత్వాన్ని కిందచ పరుస్తారని అన్నారు. 500 సంవత్సరాలైనా రాముడికి గుడి లేదని, పార్టీలకతీతంగా ఎంతో మంది విరాళాలు ఇచ్చి అయోధ్యలో గుడిని నిర్మించుకున్నారని తెలిపారు.



## చంద్రబాబుకు జగన్ తాజా అల్టిమేటం..!!

ప్రజా గొంతుక డెస్క్ మాజీ సీఎం జగన్ మరోసారి ప్రభుత్వాన్ని టార్గెట్ చేసారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపించారు. కష్టాల్లో ఉన్న రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం..పట్టించకోవటం లేదని జగన్ మండిపడ్డారు.రైతుభరోసా ఇవ్వకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. తాము తిరిగి అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేసిన జగన్.. తమ హయాంలో రైతుల కష్టాలకు పరిష్కారం చూపించామని చెప్పుకొచ్చారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కు జగన్ అల్టిమేటం జారీ చేసారు.కూటమి ప్రభుత్వ రైతులను పట్టించుకోవటం లేదని మాజీ సీఎం జగన్ విమర్శించారు. అకాల వర్షాలకు దెబ్బ తిన్న రైతులకు ప్రభుత్వం రైతులకు ఇన్స్యూరెన్స్, ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదు కోవాలని ఆయన డిమాండ్ చేశారు. తాతిరెడ్డిపల్లిలో అకాల వర్షం కారణంగా పడిపోయిన అరటి పంటలను పరిశీలించారు. రైతులను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వం స్పందించకపోతే రైతుల కోసం పోరాటం చేస్తామని జగన్ అల్టిమే టం జారీ చేసారు. ఇలాంటి సమయంలో ప్రభుత్వం మానవత్వంతో వ్యవహరించాలని సూచిం చారు. కూటమి ప్రభుత్వంలో ఉచిత పంటల బీమాను ఎత్తేశారని విమర్శించారు.

## జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయండి



ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డిపై సస్పెన్షన్ ఎత్తివేయాలని స్పీకర్‌ని కోరారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసిన వారిలో ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, కేటీఆర్, గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, కల్వకుంట్ల డాక్టర్ సంజయ్, పల్లా రాజేశ్వర్ రెడ్డి, సుధీర్ రెడ్డి, కేపీ వివేకానంద, అనిల్ జాదవ్, చింతా ప్రభాకర్, మాణిక్ రావు ఉన్నారు.తన సస్పెన్షన్ కు సంబంధించి అధికారిక బులెటిన్ ఇవ్వాలని స్పీకర్ కు వినతి పత్రం ఇచ్చారు ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి. తనను అన్యాయంగా ఏక పక్షంగా సభ నుంచి సస్పెండ్ చేశారని లేఖలో పేర్కొన్నారు.

## తమిళనాడులో జనసేన..

ప్రజా గొంతుక డెస్క్ తమిళనాడులోను జనసేన పార్టీని విస్తరిస్తానని పవన్ కల్యాణ్ తెలిపారు. తంతి టీవీకి ఆయన తాజాగా ఇంటర్వ్యూ ఇచ్చారు. తమిళంలో అనర్గళంగా మాట్లాడగలిగే పవన్ కల్యాణ్..తమిళ్‌లోనే ఇంటర్వ్యూ చేశారు. ఇటీవల పిఠాపురం జనసేన ఆవిర్భావ సభలో పవన్ హిందీ విషయంలో చేసిన వ్యాఖ్యలు మిస్ ఫైర్ అయ్యాయి. ఈ క్రమంలో ఆయన వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. నిర్బంధంగా హిందీ నేర్పించాలనే విధానానికి తాను కూడా వ్యతిరేకమని స్పష్టం చేశారు. తాను స్వచ్ఛందంగానే తమిళం, హిందీ నేర్చుకున్నానన్నారు.బ్రిటిష్ వారు తీసుకొచ్చిన ఇంగ్లీష్ భాషను నేర్చుకోవడానికి లేని భయం దేశంలోని హిందీ భాష నేర్చుకునేందుకు ఎందుకని పవన్ ప్రశ్న. నేతలు పలువురు హిందీ భాషలో ప్రసంగాలు చేస్తుంటారు. కానీ హిందీని వ్యతిరేకిస్తుంటారని విమర్శించారు. డీలిమిటేషన్ తో లోక్‌సభలో ఆయా రాష్ట్రాలకు ప్రాతినిధ్యం తగ్గడాన్ని అంగీకరించకూడదు కానీ పునర్ విభజనతో ఏ రాష్ట్రానికి ప్రాతినిధ్యం తగ్గదని తాను నమ్ముతానని తెలిపారు. తమిళనాడులో బీజేపీ పుంజుకునే చాన్స్ ఉందని రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చున్నారు.



## టీటీడీ పాలకమండలి కీలక నిర్ణయాలు



ప్రజా గొంతుక డెస్క్ మొత్తం రూ.5,258.68 కోట్లు ఈ ఏడాది వార్షిక బడ్జెట్ కు పాలకమండలి ఆమోదం తెలిపింది. ఇక ఇటీవల తిరుమల యాత్రలో సీఎం చంద్రబాబు ప్రకటించిన నిర్ణయాలకు కూడా ఈరోజు టీటీడీ బోర్డ్ ఆమోద ముద్ర వేసింది.సీఎం నిర్ణయాలకు ఆమోదం.. అనంతరం పాలకమండలిలో చర్చ మొదలైంది. ముందుగా సీఎం చంద్రబాబు ప్రకటించిన నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. అలిపిరి వద్ద ముంతాజ్ హెూటల్స్ కు కేటాయించిన భూమిని టీటీడీ తిరిగి తీసుకోవాలని నిర్ణయించింది.

## యువతలో గుండెపోటు పెరుగుదల



ప్రజా గొంతుక డెస్క్ కాలంలో యువతలో గుండెపోటు పెరుగుతున్న సంఖ్య తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ప్రముఖ కార్డియాక్ సర్జన్ డా. దేవిప్రసాద్ శెట్టి తన ఆందోళనలను వ్యక్తం చేశారు.సాధారణ గుండె ఉన్న ఎవరూ ఆకస్మిక గుండెపోటుతో చనిపోరు.""“నిర్ధారణ చేయబడని అంతర్లీన సమస్య ఎల్లప్పుడూ ఉంటుంది” అని ఆయన బిటీ మైండ్‌రష్ 2025 కార్యక్రమంలో హెచ్చరించారు.క్రమం తప్పకుండా తనిఖీలు చేసుకోవడం చాలా అవసరం: “ఒకప్పుడు ప్రజలకు గుండెపోటు వచ్చేది, కానీ చాలా మందికి ఫిట్‌గా ఉండటం ఆరోగ్యంగా ఉండటానికి సంకేతం కాదని తెలియదు. మీ రక్తపోటు, కొలెస్ట్రాల్, మూత్రపిండాల పనితీరు మరియు గుండె ఆరోగ్య సంఖ్యలను తెలుసుకోవడమే మిమ్మల్ని మీరు రక్షించుకోవడానికి ఏకైక మార్గం” అని డాక్టర్ నారాయణ హెల్త్ అధ్యక్షుడు అంటున్నారు. శెట్టి అన్నారు.అథ్లెట్లలో కూడా గుండెపోటు: అథ్లెట్ల డేటాను ఉటంకిస్తూ, “మీరు పీపమరియు ‘కార్డియాక్ అరెస్ట్’ గురించి గూగుల్‌లో సెర్చ్ చేస్తే, గత నాలుగు సంవత్సరాలలో శిక్షణ సమయంలో 617 మంది ఫుట్‌బాల్ ఆటగాళ్లు గుండెపోటుకు గురైనట్లు నివేదికలు కనిపిస్తాయి. వాస్తవ సంఖ్య పది రెట్లు ఎక్కువగా ఉండవచ్చు” అని అన్నారు.

ప్రజా గొంతుక





## మిర్యాలగూడ టూ టౌన్ నూతన సీఐ సోమ నరసయ్యని మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ సంఘం నాయకులు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: మిర్యాలగూడ: మార్చి:24

నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నూతనంగా వచ్చిన సోమ నరసయ్య ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించిన బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి బంటు కవిత, ఎస్సీ మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్రం ఉమా, బీసీ సంఘం జిల్లా అధ్యక్షులు. సురేష్ యాదవ్ మరియు బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు




## రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

మధిర లో ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ప్రారంభించిన కమిషనర్ సంపత్ కుమార్ అదనపు ఎస్ఐ చంద్రశేఖర్ మధిరలో వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న రెడ్డి సంక్షేమ సంఘం సేవలు అభినందనీయమని కమిషనర్ సంపత్ కుమార్ టౌన్ అదనపు ఎస్సై చంద్రశేఖర్ అన్నారు. మధిర ఆర్ వి కాంప్లెక్స్ ఎదురుగా మధిర రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని బాటసారులకు తాగునీరు అందించేందుకు రెడ్డి సంక్షేమ సంఘం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ సేవా దృక్పథాన్ని చాటుకున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగా నరసింహారెడ్డి టీవీ రెడ్డి జంగా ప్రవీణ్ రెడ్డి లక్కిరెడ్డి సుధాకర్ రెడ్డి, జంగా శ్రీనివాస్ రెడ్డి, జేవి రెడ్డి తూమాటి నవీన్ రెడ్డి, ఎల్వి రెడ్డి ఉప్పెల సాంబిరెడ్డి కటికల శివారెడ్డి జొన్నల శివారెడ్డి, బొగ్గుల వెంకటనారాయణ రెడ్డి తల్లపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గంగవరపు వీరారెడ్డి, గుండా వీరారెడ్డి బొగ్గుల భరత రెడ్డి వేమిరెడ్డి రవీందర్ రెడ్డి ముక్కెర రాజశేఖర్ రెడ్డి బొగ్గుల శ్రీనివాస్ రెడ్డి శీలం జ్యోతిరెడ్డి కృష్ణవేణి తలపురెడ్డి సరస్వతి భార్గవి బొగ్గుల పద్మ శీలం పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పోరు బాట.

ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 24 (ప్రతినిధి




పోలే మల్లయ్య మర్రిగూడ): మునుగోడు నియోజకవర్గం చండూరు మండలంనిర్మట గ్రామపంచాయతీ బస్టాండ్ ముందు మురికి కాలువ సరిగా లేకపోవడంతో మురికి కాలువ యందు ఈగలు ,దోమలు, ఉండడంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వెంటనే ప్రభుత్వం డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం నేర్మట గ్రామంలో పలు సమస్యలపై సర్వే నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునుగోడు నియోజకవర్గ చుట్టుపక్కల మండలాల్లో ప్రాంతాలైన పుల్లెంల ,గొల్లగూడెం ,బంగారిగడ్డ ధోని పాముల , లెంకలపల్లి,బీటీ రోడ్డు గా మార్చాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఈరటి వెంకటయ్య స్వామి, బల్లెం వెంకన్న ,నరసింహ, బొమ్మ రగోని యాదయ్య ,దాసరి రాములు ,నారపాక నరసింహ ,నాగరాజు, శంకరు, బుర్కల నవీను, నగేష్ ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ నగర్ లో 94 వ భగత్ సింగ్ వర్ధంతి సభ

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం భగత్ సింగ్ నగర్లో భరత మాత ముద్దుబిడ్డ సర్దార్ షహీద్ భగత్ సింగ్ వర్ధంతి సభ భగత్ సింగ్ నగర్ లో నిర్వహించారు. ఉదయం జరిగిన ఇట్టి కార్యక్రమంలో బస్తీ నాయకులు, ప్రజలు విరివిగా పాల్గొని భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు.భగత్ సింగ్,రాజ్ గురు, సుఖదేవ్ లు దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించడం మహొన్నత ఆశయంగా గొప్ప త్యాగముగా ప్రసంగించిన వక్తలు కొనియాడారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ టి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఇట్టి కార్యక్రమంలో భగత్ సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీనాథ్, ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బి సత్యం, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు జెల్లా వెంకటేష్, వై జనార్దన్, రెడ్డి, డి కృష్ణమూర్తి, మజ్జారి శ్రీనివాస్, భాస్కర రావు, ఏ రాజిరెడ్డి, ప్రేమ్ కుమార్, బీసు వెంకటేశ్ గౌడ్ కె.శ్యామల విధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.

## .25 వసంతాలు పూర్తి చేసుకున్న విజయ మెస్ సిల్వర్ జూబ్లీ వేడుకలు.

హాజరైన గద్వాల ఎమ్మెల్యే, గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోని నల్లకుంటలో ఉన్న విజయ మెస్ ఉడిపి టిఫిన్ మరియు భోజనం, బిర్యానీ హోటల్ 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలలో గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరై నిర్వాహకులు మాజీ కౌన్సిలర్ నాగిరెడ్డి కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ బాబర్, మాజీ ఆలయ చైర్మన్ జమ్మిచేడు సతీష్, మాజీ కౌన్సిలర్లు మురళి, నరహరి శ్రీనివాసులు,పూడూర్ కృష్ణ, నాయకులు బొట్టు సుధాకర్, సాయి శ్యామ్ రెడ్డి, బంగి సుదర్శన్,పూడూర్ చెన్నయ్యా, ధర్మానాయుడు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## .ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు...

కె. యం.ఆర్ ఏసు యూత్ కాంగ్రెస్ గద్వాల జిల్లా జనరల్ సెక్రెటరీ,
పది వేల గ్రామ పంచాయితీల పోస్టులను నియమించి నందుకు,



వీఆర్వో, వీఆర్ఎల్ ను కూడా క్రమబద్దికరించినందుకు,గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి24( ప్రజా గొంతుక):తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ...కె.యం.ఆర్.యేసు యూత్ కాంగ్రెస్ గద్వాల్ జిల్లా జనరల్ సెక్రటరీ,తెలంగాణ రాష్ట్రము లో గ్రామపంచాయతీ పోస్టులను నియమించి వీఆర్వో, వీఆర్ఎల్ ల వారిపై వున్న ప్రేమను చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పట్ల అన్ని విధాలుగా ముందు వుండి నడిపిస్తున్న సీఎం అన్నారు. ఈ నిర్ణయ%శీ% గొప్ప నిర్ణయం అని వీఆర్వో, వీఆర్ఎల్ తమ ఆనందాన్ని పంచుకోవడం జరిగింది 10,954 జీపీఓ పోస్టులకు గ్రీన్ సిగ్నల్.ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ. వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత జీపీఓ పోస్టులకు 6 వేల మంది పాత వీఆర్వో, వీఆర్ఏలు సుముఖత మిగిలిన పోస్టులను డిగ్రీ అర్హతతో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఉంటుంది అన్నారు.

## ప్రభుత్వహాస్పటల్ ల్లో టీబీ ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ప్రపంచక్షయ వ్యాది దినోత్సవం సందర్భంగా మధిర ప్రభుత్వహాస్పిటల్ నందు పీ పీ యూనిట్ మరియు హాస్పిటల్ వైద్య లు వైద్య సిబ్బంది చే టీబీ ర్యాలీ హాస్పాటల్ ప్రాంగణం లో ప్రజలు సిబ్బంది చే సంపూర్ణ టీబీ అవగాహన ర్యాలీ నిర్వహించినారు. అనంతరం చిరు వ్యాపా రు లకు టీబీ నివారణ గురించి తెలియ పరిచే కర పత్రాలు పంపిణి చేసినారు ఈ కార్యక్రమం లోడాక్టర్ పృథ్వి రాజ్ మరియు పీ పీ యూనిట్ వైద్య లు మణి హరిశీత్ రాంమోహన్ నాయక్ సివిల్ హాస్పిటల్ వైద్య లు డాక్టర్ కనకపూడి అనిల్ కుమార్ డాక్టర్ ప్రేమ్ మరియు ఇతర వైద్య లు పీ పీ యూనిట్ ఏ ఎన్ యం లు హెడ్ నర్సు లు ఆశ కార్యకర్తలు ఇతర క్రింది స్థాయి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 24 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం,శభాష్ పల్లి గ్రామానికి చెందిన మన్నె రామమ్మ గత పది రోజుల క్రితం పాము కాటుతో మరణించిన విషయం తెలుసుకొని కాంగ్రెస్ సీనియర్ నేత పులిమామిడి నవీన్ గుప్తా 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైదరాబాద్?లో ఆశావర్కర్ల ఆందోళన ఉద్రిక్తత

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-





తెలంగాణ ఆశా వర్కర్స్ చేపట్టిన ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం ముట్టడి ఉద్రిక్తతకు దారితీసింది. ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ముట్టడికి పిలుపు నివ్వడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆశ వర్కర్స్ పెద్ద ఎత్తున తరలివచ్చారు.రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రహదారిపై బైఠాయించారు ఆశా వర్కర్లు. ట్రాఫిక్ జామ్ కావడంతో పోలీసులు ఎక్కడిక్కడ ఆశా వర్కర్స్ ను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఆశ వర్కర్స్ కు తీవ్ర వాగ్వివాదం, తోపులాట జరగడంతో కొద్దిసేపు ఉద్రిక్తత పరిస్థితి చోటుచేసుకుంది. పలువురు మహిళలు స్పృహ తప్పి పడిపోయారు. దీంతో పోలీసులు వారిని ఆస్పత్రికి తరలించారు.అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం 18,000 లు ఫిక్స్ వేతనం , 50 లక్షల ఇన్సూరెన్స్, మృతి చెందిన ఆశా వర్కర్ల కుటుంబాలకు రూ. 50 వేల సాయం, విధుల్లో మరణించిన ఆశావర్కర్లకు మట్టి ఖర్చుల కింద రూ.50వేల ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రమోషన్లు, ఈఎస్ఐ, పిఎఫ్, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ వంటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తమ ఆందోళన కొనసాగుతుందని ఆశా వర్కర్ మేడ్చల్ మల్కాజిగిరి నాయకురాలు యాకలక్ష్మి హెచ్చరించారు.

## ఏప్రిల్ ఒకటి నుంచి సన్న బియ్యం పంపిణీ.

ప్రజా గొంతుక న్యూస్ ,(ప్రతినిధి



పోలే మల్లయ్య): తెలంగాణ రాష్ట్రంలో ఏప్రిల్ ఒకటి నుంచి సన్న బియ్యం పంపిణీ శ్రీకారం చుట్టినందుకు ప్రభుత్వం ముహూర్తం ఖరారు చేసింది. ఇప్పటికే వసతి గృహాలు, పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సన్నబియాని వినియోగిస్తుండగా ఇకపై పేదలకు సన్నబియ్యం అందించనున్నారు. దొడ్డిబియ్యం లాగానే ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ చర్యలు తీసుకుంటున్నారని జిల్లా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశ కార్యకర్తల అరెస్ట్.

“తమ డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం ఉదయమే కొత్త బస్టాండు వద్దకు పోలీసులు చేరుకున్నారు.ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్



హైదరాబాద్ బయలుదేరేందుకు వచ్చిన ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం తక్షణమే తమకు వేతనాలు పెంచి, తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

# అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాము.

నూనె లింగస్వామి యాదవ్ ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



గ్రామస్థాయిలో ఉన్నటువంటి వీఆర్ఏ లను వీఆర్ఏ వారసులను వారి విధులకు అంతరాయం చేస్తూ అరెస్టు చేయడం జరిగింది.ఇండ్లలో ఉన్న వారిని మరియు బావుల వద్ద ఉన్న వీఆర్ఏలను అరెస్టు చేయడం జరిగింది.మాకు ఎటువంటి కార్యాచరణ లేకున్నా కూడా అరెస్టు చేశారని నూనె లింగస్వామి అన్నారు.జీవో నెంబర్ 81,85 ప్రకారం వీఆర్ఏ వారసులకు విద్యా అర్హత ప్రకారం ఉద్యోగాలు ఇవ్వవలెను .గత రెండు నెలలుగా వీఆర్ఏలకు జీతాలు కూడా సరిగా రావడం లేదు.గత 18 నెలలు గా ఉద్యోగాల కోసం మంత్రులను ఎమ్మెల్యేలను కలిసాము ఉన్నతాధికారులకు ఎన్నోసార్లు వినతి పత్రం ఇచ్చినా కూడా చూస్తాం, చేస్తాం ,సమయం పడుతుంది, అని దాటవేసే ధోరణిలో ప్రభుత్వ ఉన్నతాధికారులు ఉన్నారు.వాటాబందు కింద వీఆర్ఏలు డబ్బులను భూములను ఇచ్చినారు అయినా కూడా ఉద్యోగాలు రాలేదు.చాలామంది వీఆర్ఏలు మరణించినారు. మరియు వీఆర్ఏ వారసులు అప్పులకు మిత్తిలు చెల్లించలేక చాలామంది వీఆర్ఏ వారసులు చనిపోయినారు. ఇలాంటి అక్రమ అరెస్టులను చౌటుప్పల్ మండలం వీఆర్ఏ జేఏసీ తరఫున ఖండిస్తున్నాము .చౌటుప్పల్ పిఎస్ పరిధిలో ఇద్దరినీ అరెస్ట్ చేయడం.బుట్టి శ్రీనివాస్ ముదిరాజ్ మరియు నూనె లింగస్వామి యాదవులను అరెస్టు చేయడం జరిగిందని తెలియజేశారు.

# భగత్ సింగ్ నగర్ దోబీ ఘాట్ స్థలంలో పార్కు ఏర్పాటు చేయాలి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సర్వే నెంబర్ 148, చింతల్, భగత్ సింగ్ నగర్‌లో ఉన్న దోబీ ఘాట్ (మొగుళ్ళకుంట) ఎఫ్.టి.ఎల్ అండ్ బఫర్ జోన్‌ను అక్రమంగా ఆక్రమించుకుని గత సంవత్సరం నవంబర్ నుండి దాదాపు 2,000 గజాల స్థలంలో కాంగ్రెస్, టీఆర్ఎస్ నాయకుల సహకారంతో కొనుగోలు అమ్మకాలు జరగడం అలాగే రూముల నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ అక్రమ నిర్మాణాలపై గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కావున ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్‌లో ఉన్న ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించి ఆ ప్రదేశంలో పార్కు ఏర్పాటు చేయాలన్న బీజేపీ నాయకులు. అదేవిధంగా జగద్గిరిగుట్ట పైప్‌లైన్ నుండి వచ్చే 30 ఫీట్ల నాలాను పునరుద్ధరించి అందమైన ప్రదేశంగా తీర్చిదిద్దాలనిఈ విషయమై చింతల్ కాలనీ ప్రజలతో కలిసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి కి ఫిర్యాదు చేసారు. ఈ వారంలో చర్యలు తీసుకోకపోతే హైడ్రా కమిషనర్‌కు డిప్యూటీ కమిషనర్‌పై ఫిర్యాదు చేస్తామని అధికారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు సదానంద, ఆకుల సతీష్, నల్ల జై శంకర్ గౌడ్, మాజీ అధ్యక్షులు పత్తి సతీష్, డివిజన్ అధ్యక్షులు రాజేష్ చారి, జీడిమెట్ల డివిజన్ మాజీ అధ్యక్షులు పులి బలరామ్, జితేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, బిజెవైఎం అసెంబ్లీ కో-కన్వీనర్ శ్యామ్, బిజెవైఎం నాయకులు ఈశ్వర్ రెడ్డి, ఆదిత్య, రామ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# .ఆశా కార్యకర్తల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

మండల కేంద్రమైన ఎర్రవల్లిలో మల్దకల్ మండల ఆశా కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి ఇటిక్యాల పోలీస్ స్టేషన్ కు తరలించిన .... ఎస్సై వి. వెంకటేష్,పోలీస్ సిబ్బంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో ఆశా కార్యకర్తల డిమాండ్లను పరిష్కరించాలి... మల్దకల్ మండలం ఆశా కార్యకర్తలు. గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 24 (ప్రజా గొంతుక):




సోమవారం “చలో హైదరాబాద్ ,కోటి లోని కమిషనరేట్ “కార్యాలయం ముట్టడిలో భాగంగా..రాష్ట్ర ఆశా వర్కర్ల కమిటీ నాయకుల పిలుపుమేరకు సోమవారం మల్దకల్ మండలంలోని ఆయా గ్రామాల ఆశా కార్యకర్తలు బయలుదేరిన విషయం తెలుసుకున్న ఇటిక్యాల ఎస్సై వి.వెంకటేష్ తమ పోలీస్ సిబ్బంది... రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారుల సూచనల మేరకు ఎర్రవల్లిలో ఉదయం ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకొని ఇటిక్యాల పోలీస్ స్టేషన్ కు తరలించారు .ఈ సందర్భంగా అరెస్టయినా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా కార్యకర్తల డిమాండ్లను నెరవేరుస్తామని హామీ ఇచ్చి నేటికీ ... పరిష్కరించకపోవడంతో చలో హైదరాబాద్ కోటి కమిషనరేట్ కు బయలుదేరామని అన్నారు. ఇచ్చిన హామీలను పరిష్కరించకుండా అరెస్టు చేయడంసరైనదికాదనిఅన్నారు .ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమావేశాల్లో ఆశా కార్యకర్తలకు మద్దతుగా 18 వేలు ఫిక్స్ డిపాజిట్ , తదితర డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు .అరెస్టు అయిన వారిలో.... నరసమ్మ,సుజాత,భారతి,జ్యోతి ,జయమ్మ,సుధారాణి,అనిత,సుజాత ,శంకరమ్మ, మేరమ్మ, వసంత తదితరులు ఉన్నారు.

# .సంక్షేమ పథకాలపై ప్రచారం.

–ప్రభుత్వ కళాకారుల ఆట పాట,జిల్లా కలెక్టర్ బీ.యం. సంతోష్ కుమార్, ఆదేశాల మేరకు,తెలంగాణ సాంస్కృతిక సారధి రాష్ట్ర ఛైర్పర్సన్ డాక్టర్ వెన్నెల గద్దర్ ఆదేశాలు మేరకు కళాకారుల అవగాహనా కార్యక్రమలు,వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలు సురక్షితముగా ఉండాలి,గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 24( ప్రజా గొంతుక ):




గద్వాల జిల్లా అల్లంపూర్ నియోజకవర్గం లోరోజురోజుకుఎండలుమండుతున్నాయి ప్రజలు జాగ్రత్త గా ఉండాలని ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలపై కళాకారులు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.సోమవారం నాడు జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సారథ్యంలో డి.పి.ఆర్.ఓ ఆరిఫుద్దిన్ అధ్యర్యంలో అలంపూర్ హెడ్ క్వార్టర్ లో అలంపూర్ తాసిల్దార్ మంజుల సమక్షంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారుల అధ్యక్షులు మొహమ్మద్ రాహుల్ నేతృత్వంలో ప్రజలు ఎండ తీవ్రత లో జాగ్రత్తలు పాటించాలని, వడదెబ్బ బారిన పడకుండా మనల్ని మనమే రక్షించుకోవాలని ప్రజలకు ఆట పాటలతో వివరించడం జరిగింది. ఆహ్లాదకరమైన గాలి కొరకు చెట్ల కింద ఉండవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రజలు అధికారులు,కళాకారులు రమా దేవి. కవిత. హజరత్. కేశవులు.స్వామి.కృష్ణ పాల్గొన్నారు.

# .ఐ.కె.పి వి.ఓ.ఏ ల సమస్యల పై...

సిఐటియు ఉద్యోగస్తులు చలో హైదరాబాదును విజయవంతం చేయండి,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి25( ప్రజా గొంతుక):




25/03/25న మంగళవారం జరిగే చలో సేర్ప్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఐకెపి వి.ఓ.ఏ ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) జిల్లా అధ్యక్షుడు ద్యాం అంజి పిలుపు ఇచ్చారు. సోమవారం గద్వాల జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ తన ఎన్నికల హామీల్లో భాగంగా వి.ఓ.ఏ లకు నెలకు 20వేల వేతనం ఇస్తామని, వి.వో.ఏ లను సేర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని, అర్హులైన వివో ఏలకు సీసీలుగా పదోన్నతులు కల్పిస్తామని తదితర అనేక హామీలను ఇచ్చిందని కాంగ్రెస్ పార్టీ ఈ మధ్యకాలంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను అమలు చెయ్యకపోవడం బాధాకరం అన్నారు. వారికున్న సమస్యలు పరిష్కరించి, అధికార యంత్రాంగానికి స్థానిక ప్రజాప్రతినిధులకు అనేక సందర్భాల్లో వినతి పత్రాలు ఇచ్చామని, ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మార్చి 25న మంగళవారం “హలో వివో ఏ చలో హైదరాబాద్” పేరుతో సేర్ప్ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిస్తున్నామని, జిల్లాలోని వివో ఏలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ వెంకటస్వామి మాట్లాడుతూ... ఐకెపి వివో ఏ లు గ్రామస్థాయిలో అనేక రాజకీయ ఒత్తిడిలను ఎదుర్కొంటూ మహిళా స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేస్తూ గ్రామీణాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం ఐకెపి వివో ఎలకు కనీసం ఐడి కార్డులు ఇవ్వకుండా వారికి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తున్నదని విమర్శించారు.జీవో నంబర్ 58 ని సవరించి ఐకెపి వివో ఎ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేంతవరకు సీఐటీయూ వారికి అండగా ఉండి పోరాడుతుందని తెలిపారు.సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహా, గద్వాల మండల అధ్యక్షుడు తిమ్మప్ప,కేటి దొడ్డి మండల అధ్యక్షుడు తిరుమలేష్, వివో ఏ లు వెంకటరామయ్య,మహేందర్ ,పురుషోత్తం,జావేద్ లు తదితరులు పాల్గొన్నారు.

# ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయమన్న దరువు అంజన్న

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




సామాజిక సేవే లక్ష్యంగా ఏర్పాటు చేసిన ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ కుత్బుల్లాపూర్ మండల్ గాజులరామారంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఓయూ జేఏసీ నేత కాంగ్రెస్ పార్టీ నాయకులు దరువు అంజన్న మాట్లాడుతూ స్వార్థపూరితమైన నేటి సమాజంలో ఇటువంటి ఫౌండేషన్ ఒకటి ఏర్పాటు చేసి సామాజిక సేవ చేస్తున్న ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులను అభినందించారు.చదువుకోవాలన్న కోరిక ఉన్న వారి ఆర్థిక ఇబ్బందుల వల్ల చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు వదిలేస్తున్నారని,గత తెరాస ప్రభుత్వం సైతం సర్కారు బడులను ప్రోత్సాహం చేయకుండా కార్పొరేట్ విద్య సంస్థలను ప్రోత్సహించిందన్నారు. ఇప్పుడు ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో పేద విద్యార్థులకు న్యాయం జరిగేలా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేస్తుందని అన్నారు. ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ సభ్యులు ఆంజనేయులు మాట్లాడుతూ... ఇలాంటి సేవలు భవిష్యత్తులో ఇంకా చేస్తామని అన్నారు, చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యను కష్టమైన ఇష్టంగా చదవాలని అన్నారు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ మాట్లాడుతూ ట్రస్ట్ కేర్ ఫౌండేషన్ వారు మా యొక్క విద్యార్థుల ప్రతిభను గుర్తించడం సంతోషం అన్నారు. అమెరికాలో ఉంటున్న గుడిపాటి హరిప్రసాద్ ఇటువంటి బృహత్తర కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయం అన్నారు. విద్యలో ముందంజలో రాణిస్తున్నరాధికా, శ్రీజ, ఐశ్వర్యలకు, సైకిళ్ళు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమాదేవి,రాజశేఖర్ ట్రస్ట్ సభ్యులు ఆశలత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని కొండనాగుల గ్రామంలోని గుడిబండ రామలింగేశ్వర స్వామి,గంగా గౌరీ మాత దేవాలయంలో ప్రత్యేక పూజలు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామంలోని గుడిబండ రామలింగేశ్వర స్వామి, గంగా గౌరీ మాత దేవాలయంలో ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని బల్మూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలోబల్మూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, బల్మూర్ మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాంప్రసాద్ గౌడ్, మాజీ సర్పంచ్ లు సుధాకర్ గౌడ్,నర్సింగరావు,ఎల్లికంటి శ్రీనివాసులు,రామచంద్రయ్య,కిసాన్ సెల్ అధ్యక్షులు ఖదీర్,బల్మూరు మండల్ ఉపాధ్యక్షులు మశన్న,వెంకటయ్య, రమేష్,జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, సింగల్ విండో మాజీ ఛైర్మన్ చంద్రమోహన్,భూచన్న,రామచంద్రారెడ్డి, ఉమామహేశ్వర దేవస్థాన కమిటీ డైరెక్టర్ సిమర్ల సైదులు,మహిళా నాయకురాలు కాట్రాజ్ పద్మ,చిట్టెమ్మ,శంకర్ గౌడ్, రామస్వామి గౌడ్,బెస్త నరసింహ, గంగాధర్,ఈశ్వర్,కాశీనాథం సెట్,లాల్ రెడ్డి,శక్రు నాయక్,ఇక్బాల్,బుద్దుల సుదర్శన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్, అసెంబ్లీ కార్యదర్శి ఆనంద్ గౌడ్, బీసీ సెల్ అధ్యక్షులు కోట్ల జాంగిర్, కాట్రావత్ హంక్య నాయక్, గుయ్యం వెంకటేష్,జబ్బు రాములు, బాలరాజు,ఇనాయ తల్లి,రాచమల్ల రాములు, బోయిని శ్రీనివాస్ యాదవ్, లింగమయ్య,బాలయ్య,శంకర్, వెంకటయ్య ముదిరాజ్, రాచమల్ల వెంకటస్వామి,యాదగిరి,మల్లాచారి,కొంగర మల్లయ్య,లాడేసాని జగన్, బాలచంద్రి,యువజన కాంగ్రెస్

# దేవరకొండ ఖిల్లా పర్యాటక కేంద్రం చేయడానికి కృషి చేయండి

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 24 కొండమల్లేపల్లి



దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ గారికి వినతి పత్రం అందజేతదేవరకొండ ఖిల్లాగుట్ట పరిరక్షణ జేఏసీ చైర్మన్ వినోద్ నాయక్సోమవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలు నాయక్ గారికి హైదరాబాద్లోని వారి నివాసంలో కలిసి దేవరకొండ ఖిల్లా అభివృద్ధికై గతంలో అసెంబ్లీలో సభాపతి లో దృష్టికి తీసుకెళ్లినందుకు వారికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేసరు .గుప్తనిధుల దొంగలు ఆకతాయిల వల్ల 13,14 శతాబ్దాల నాటి దేవరకొండ ఖిల్లా శిథిలావస్థకు చేరుకుంటుంది దేవరకొండ ఖిల్లా పర్యాటక కేంద్రంగా చేయడానికి కృషి చేయాలని, 100 కోట్ల నిధులతో అభివృద్ధి చేయాలని గతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోగోగా తెలుగు అకాడమీ పుస్తకంలో మొదటి పేజీలో పూర్ణకుంభం ఉండడాన్ని గుర్తుచేయడం జరిగింది బాలునాయక్ గారు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులు పర్యాటక మంత్రిగారికి దృష్టికి తీసుకెళ్తారని హామీ ఇవ్వడం జరిగింది త్వరలోనే విద్యార్థి సంఘ నాయకులు , యువజన సంఘ నాయకులు,కుల సంఘాల నాయకులతో కలిసి పోరాటం చేస్తానని దేవరకొండ ఖిల్లాగుట్ట పరిరక్షణ జేఏసీ చైర్మన్ రమావత్ వినోద్ నాయక్ తెలియజేయడం జరిగింది.

# ప్రజావాణి సమస్యలను సత్వరమే పరిష్కరించాలి. జిల్లా. కలెక్టర్.

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.





ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల విజ్ఞాపనలు స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ రోజు పలు సమస్యలపై (131) అర్జీలు రావడం జరిగాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , ప్రజావాణిలో వచ్చిన అర్జీల పెండెన్సీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇప్పటివరకు 20,370 అర్జీలు రాగా, ఆయా అధికారులు పరిశీలించి 19,567 అర్జీలను పరిష్కరించడం, చర్యలు తీసుకోవడం జరిగిందని, 803 అర్జీలు పెండింగులో ఉన్నాయని, వాటిని వచ్చే వారం లోగా పరిష్కరించాలని అన్నారు. అదేవిధంగా పెండింగులో ఉన్న ధరణీ దరఖాస్తులను పరిశీలించి డిస్పోజ్ చేయాలని తహసీల్దార్లు, ఆర్డీఓ లను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సిద్ధంగా ఉంటే వెంటనే మార్క అవుట్ ఇవ్వాలని తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పరిశీలించాలని, ఎంపీడీఓ లు, ఎంపీఓ లు పర్యవేక్షించాలని తెలిపారు. అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, రేషన్ కార్డుల కొరకు మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వాటిని రెవిన్యూ ఇన్స్పెక్టర్ ద్వారా, ప్రజా పాలనలో దరఖాస్తు చేసుకున్న వాటిని ఎంపీడీఓ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ లు విచారణ చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ వీణ, జడ్పీ సీఈవో చందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కులగణన సర్వే డబ్బులు అంగన్వాడీ టీచర్ లకు వెంటనే చెల్లించాలన్న సీఐటీయు

ప్రజా గొంతుక కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గంలోని అంగన్వాడీ టీచర్లకు కులగణన సర్వే డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటి వరకు ఇవ్వకపోవడం బాధాకరం అని సీఐటీయూ నాయకులు ఎం.శంకర్ అన్నారు.అయన మాట్లాడుతూ.... రాష్ట్ర ప్రభుత్వం కుల గణన సర్వే చేసిన అంగన్వాడీ టీచర్స్ లకు వెంటనే ఇవ్వాలని కోరారు.సర్వే చేసిన ఇతరులకు డబ్బులు చెల్లించి అంగన్వాడీ టీచర్స్ లకు పెండింగ్ లో పెట్టడం బాధాకరం అని అన్నారు. వెంటనే చెల్లించాలి లేని పక్షం లో పోరాటాలు నిర్వహిస్తాం అని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ నాయకులు ధర్మా రావు అంగన్వాడీ టీచర్స్ యూనియన్ నాయకురాలు సంగీత,టీచర్స్ శశికల, వాజిదా,పుష్ప,సావిత్రి, పద్మ,చందన, జె.కవిత, ఎం.కవిత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.



# బాల్యవిహాలతోఅనర్ధాలు.

నర్సాపూర్ సిడిపిఓ హేమా భార్గవి.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 24 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,బాల్యవివాహాలతో అనర్థాలు జరుగుతాయని పెళ్లీడు వచ్చిన తర్వాత పెళ్లిళ్లు చేయాలని నర్సాపూర్ ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ హేమ భార్గవి మేడం తెలిపారు. శివంపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలోని జాతర లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, మహిళా శిశు ఆరోగ్యం తదితర అంశాలపై ప్రొజెక్టర్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మేడం మాట్లాడుతూ పెళ్లివయస్సు వచ్చేవరకు పిల్లలకు పెళ్లిళ్లు చేయొద్దు అన్నారు. ఆరోగ్యం పట్ల మహిళలు పిల్లలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. 181. 1098. హెల్ప్ లైన్ గురించి తెలియపరిచారు. పోక్స్ చట్టం పైన అవగాహన కల్పించారు. మరియు అంగన్వాడి కేంద్రాల్లో పంపిణీ చేసే పోషకాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పిల్లల అక్రమ రవాణా చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. సమస్యలు ఉంటే హెల్ప్ లైన్, పోలీసులకు ఫోన్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సూపర్వైజర్ సంతోష, జెండర్ స్పెషలిస్ట్ కవిత నాగమణి మల్టీ టాకింగ్ స్టాప్, లక్ష్మణ్ రమేష్ అంగన్వాడీ టీచర్లు రేణుక పద్మ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్వో కు వినతి పత్రం.

ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 24 (ప్రతినిధి



పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండల తహసీల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలడిమాండ్లతో కూడిన వినతిపత్రం ఎమ్మార్వోబక్క శ్రీనివాస్ కు అందజేశారు.సిపిఎం మండల పార్టీ కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్న గ్రామాలలో ప్రజాపాలన సంక్షేమ పథకాలు పేదవాడికి అందలేదని ఆరోపించారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 38 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 25( ప్రజా గొంతుక):



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరుల దీక్షకు సంపూర్ణ మద్దతు.దొడ్డి తాతారావు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం విలేకర్లకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు కో కన్వీనర్ ఐనవోలు పవన్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.ఈరోజు బిఆర్ యస్ పార్టీ ఆఫీసులో జరిగిన సమావేశంలో కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం కొత్తగూడెంలో విలేకరులు నిరాహార దీక్షలు చేస్తున్నారు వారికి చర్ల మండల బిఆర్ యస్ పార్టీ కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నాము.సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రజలకు తెలియజేస్తు ప్రజలను చైతన్య చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య సమన్వయ కర్తగా ఎటువంటి జీతం లేకుండా ప్రాణాలకు తెగించి రాజకీయ నాయకులను ఎదిరిస్తు సేవలు చేస్తున్న విలేకరులకు వెంటనే ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కాంగ్రెసు ప్రభుత్వం ఎలక్షన్ లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తున్నాము ఈ సమావేశంలో సీనియర్ నాయకులు. ఎస్డి అజీజ్.గోరంట్ల వెంకటేశ్వరావు.కాకి అనిల్.పంజా రాజు.తడికల బుల్లేబ్బాయి.అంబోజి సతీష్.సృజన కుమార్. కుక్కడపు సాయి.కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

# మరణించిన మిత్రుడి కూతురికి ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 24 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన గిరబోయిన రమణయ్య మృతి చెందగా 1989- 90 బ్యాచ్ కు చెందిన ఎస్ ఎస్ సి మిత్రులు జమ చేసిన రూ 50,000 సోమవారం శాయంపేట ఎస్బిఐ బ్యాంకులో మృతుడు రమణయ్య కూతురు గిరబోయిన సుస్మిత పేరుపై ఫిక్స్ డిపాజిట్ చేసి బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చల్ల చక్రపాణి, బలబద్ర హైమావతి సంతోష్, దాసి రాజేందర్, కుసుమ ప్రసాద్, బాసని నాగభూషణం, బట్టు సుధాకర్, ఎస్ మల్లయ్య, పలబోయిన రామరాజు, బడుగు సత్యనారాయణ, పైడిమల రమేష్, శ్రీ కిషన్, నడిగోట్టు వీరస్వామి, బాబు, దుబాసి రవి, నాలికే ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసిన పబ్బ మహేష్ గుప్తా.

శివంపేట ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 24:



మెదక్ జిల్లా.శివంపేట మండలం,మగ్దుంపూర్ గ్రామంలో కాసనబోయిన నరసయ్య అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.అలాగే అదే గ్రామానికి చెందిన హమీర్ ఖాన్ వాళ్ళ నాన్న షేర్ ఖాన్ అనారోగ్యం బాగాలేక ఆ కుటుంబానికి ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అలాగే వారి సొంత నిధుల నుండి 5000 వేల రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మగ్దుంపూర్ తాజా మాజీ సర్పంచ్ సోము అశోక్, శివంపేట్ తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్, గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగళ్ల లక్ష్మీనరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, ముయ్యడి సింహం,బసంపల్లి పోచయ్య గౌడ్, కత్తి శ్రీనివాస్, సాబీర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# చాంద్ ఖాన్ మక్తలో కోటి తలంబ్రాల దీక్ష

ప్రజా గొంతుక గజ్వేల్




శ్రీరామనవమి నాడు కన్నుల పండుగగా జరిగే భద్రాచల రామయ్య కల్యానానికి తెలంగాణ రాష్ట్రం నుండి 250కిలోల గోటి తలంబ్రాలు అందించాలనే సంకల్ప దీక్షతో గ్రామ, గ్రామాన శ్రీకారం చుట్టింది గజ్వేల్ లోని శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సంస్థ. అందులో భాగంగా సోమవారం నాడు వర్గల్ మండల్ చాంద్ ఖాన్ మక్త గ్రామంలో భక్తులు గోటితో వడ్లను ఓలిచి సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు అందజేశారు. వారిచే రామనామ స్మరణ చేయించి రామనామం గురించి, భద్రాచల గోటి తలంబ్రాల యొక్క పవిత్రత గురించి అందరికీ జెలియజేశారు. అనంతరం భక్తులు మాట్లాడుతూ రెండోసారి మా గ్రామానికి తలంబ్రాలు రావడం ఆనందంగా ఉందని ప్రతి సంవత్సరం ఇలాంటి అవకాశం కల్పించాలని భక్తులు రామకోటి రామరాజును కోరారు. మేము భద్రాచలం వెళ్లలేక పోయిన కూడా మేము చేతులతో ఓలిచిన ఈ గోటి తలంబ్రాలు వెళ్లడం ఆనందంగా ఉందని భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి

"యూఎస్ - ఇండియానా" రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను కోరిన మంత్రి శ్రీధర్ బాబు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి ఇక్కడ పెట్టుబడులు పెట్టేలా యూఎస్ - ఇండియానాకు చెందిన పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో "ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్" డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలు, పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సహకాలను వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు చేర్చేందుకు ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తుందన్నారు. ఈ లక్ష్య సాధనలో పారిశ్రామిక రంగం కీలక పాత్ర పోషించేలా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది దావోస్ పర్యటనలో తెలంగాణలో రూ.1.78 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిన పారిశ్రామికవేత్తలతో చేసుకున్న ఒప్పందాల గురించి తెలిపారు. ఎమర్జింగ్ టెక్నాలజీస్ కు హబ్ గా మారుతున్న తెలంగాణ వైపు యావత్తు ప్రపంచం చూస్తుందన్నారు. కొత్త ఆలోచనలతో ముందుకొచ్చే సంస్థలు, వ్యక్తులకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి అనేక ప్రపంచ ఐటీ దిగ్గజ సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నాయన్నారు. పరిశ్రమలు, విద్యా సంస్థల మధ్య నెలకొన్న అంతరాన్ని తగ్గించి... నాణ్యమైన మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ప్రారంభించామన్నారు. నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో ప్రస్తుత మార్కెట్ అవసరాలకు కోర్సులను అందిస్తున్నామన్నారు. ఐటీ రంగంలోనే కాకుండా బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ తెలంగాణ గ్లోబల్ మార్కెట్ లో అత్యుత్తమ స్థానం లో ఉందన్నారు. ఎలీ లిల్లీ హైదరాబాద్‌లో గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను ప్రారంభించిందన్నారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పని చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ద్వైపాక్షిక సంబంధాల బలోపేతానికి తమ రాష్ట్రంలో పర్యటించాలని మంత్రి శ్రీధర్ బాబు ను డియెగో మోరాలెస్ ఆహ్వానించారు. కార్యక్రమంలో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ సతీమణి సిడోనియా నికోల్, సోజోస్ క్యాపిటల్ సీఈఓ ఫాబియో పెరేజ్ పెరేర్యా, ఇండియానా- ఇండియా బిజినెస్ కౌన్సిల్ అధ్యక్షుడు రాజు చింతల, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, టీజీఐఐసీ సీఈఓ మధుసూదన్, డియెగో మోరాలెస్, విష్ణువర్ధన్ రెడ్డి, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత తో కూడిన జాతీయ రహదారిని నిర్మాణం చేయాలి

ఏఐవైఎఫ్ డిమాండ్ భువనగిరి మార్చి 24 ప్రజా గొంతుక ప్రతినిధి



సోమవారం అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ రెవేన్యూ వీరారెడ్డికి మెమోరాండం సమర్పించడం జరిగినది. వలిగొండ నుండి తొర్రూరు వరకు 69 కిలోమీటర్ల పొడవున రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న 930 %u%, జాతీయ రహదారి పనుల నాణ్యత లోపాలపై అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలివలిగొండ నుండి తొర్రూరు వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులలో నాణ్యత నైపుణ్యత లేని విధంగా రోడ్డు పనులు జరుగుతున్నాయి చాలా చోట్ల రోడ్డు బీటలు భారీ ఉన్నాయి, డ్రైనేజీ పూర్తిగా నీరు నిండి అనేక చోట్ల దుర్వాసన వస్తుంది. వర్షపు నీరు వెళ్లేచోట మోరీలు, బ్రిడ్జి లు వెయ్యకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ఫుట్ పాతులపై వేసిన పెంకులు ఊడిపోవడమే కాకుండ మనుషులు నడుచుకుంటూ వెళ్లినా కూడా అవి పగిలిపోతున్నాయి. ఇలా నాణ్యతలేని క్వాలిటీ లేని వస్తువులని నిర్మాణంలో వినియోగిస్తున్నారు. రోడ్డు పనులు జరుగుతున్న సందర్భంగా ఎలాంటి ప్రమాద సూచిక బోర్డులను పెట్టకుండా రోడ్డు పనులు చేస్తున్నారు వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు పడవలసి వస్తున్నది. అనేక చోట్ల ప్రమాదాలు జరుగుతున్నాయి అయిన కాంట్రాక్టర్ ఏమాత్రం పట్టించుకోవడం లేదు. వెంటనే %ఎణదీ% కన్స్ట్రక్షన్ కంపెనీ పై అధికారులు చర్యలు తీసుకొని నాణ్యతతో కూడిన రోడ్డు వేయాలని డిమాండ్ చేస్తున్నాం ఈ మెమోరాండం సమర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏషాల అశోక్, ఏఐవైఎఫ్ వలిగొండ మండల కార్యదర్శి సుద్దాల సాయికుమారు తదితరులు.ఉన్నారు

# చర్ల పంచాయతీ సెక్రటరీ సురేష్ కి వినతి పత్రం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల ఎంపీడీవో ఆఫీసులో చర్ల పంచాయతీ సెక్రటరీ సురేష్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.చర్ల గ్రామపంచాయతీలో ది 26/3/2025 నాడు బహిరంగ సంత వేలం పాట నిర్వహించుటకు సంబంధిత అధికారులు షెడ్యూల్ విడుదల చేశారని.ఈ యొక్క సంత వేలంపాట షెడ్యూల్ ఏరియా పీసా చట్టం రూల్స్ ప్రకారంగా నిర్వర్తించి ఆదివాసి నిరుద్యోగులకు అవకాశం కల్పించి ఉపాధి పొందే విధంగా అధికారులు కృషి చేయాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ సూచించారు,ప్రతి సంవత్సరం పాట సమయంలో అదే బుడే అమాయక గిరిజనులను పట్టుకొని వారి ద్వారాగా గిరిజనుల తరుపున డీడీలు కట్టించి పాటలో పాల్గొని బినామీలుగా చలామనీ అవుతున్నారని,అలాంటి వారిని గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈసారి బినామీలు సంతలో ప్రవేశిస్తే మాత్రం ఆదివాసులు తిరగబడి వారిని కట్టడి చేస్తారని,అధికారులు కూడా ఏజెన్సీ రూల్స్ ప్రకారంగా సంత వేలంపాట నిర్వర్తించి పూర్తిగా ఆదివాసులు ఉపాధి పొందే విధంగా పాటను నిర్వర్తించి వాళ్ళకి న్యాయం చేయాలని కోరారు.వినతిపత్రం ఇచ్చిన వారిలో పూనెం వరప్రసాద్ జీవిస్పి వర్కింగ్ ప్రెసిడెంట్ ఇర్పా ప్రకాష్ స్టూడెంట్ ఆర్గనైజేషన్ రాష్ట్ర నాయకులు సరేం.రవీంద్ర.తదితరులు పాల్గొన్నారు.

# ధర్మం కోసం పనిచేస్తున్న సంస్థ ధర్మ రక్షా ఫౌండేషన్ మేడేపల్లి మోహన్ రావు

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: నాగార్జున సాగర్ నియోజక వర్గం: మార్చి:24



ధర్మం కోసం పనిచేస్తున్న సంస్థ ధర్మ రక్షా ఫౌండేషన్ అని మేడేపల్లి మోహన్ రావు అన్నారు.అనుముల మండలం ఇబ్రహీంపేట గ్రామంలో నెలవైయున్న పురాతన శివాలయానికి ధూప దీప నైవేద్యం కార్యక్రమం లో భాగంగా నెలకు సరిపడా పూజా సామాగ్రి పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. మోహన్ రావు మాట్లాడుతూ, దేవాలయాలు మన పూర్వీకులు మనకు ఇచ్చిన గొప్ప సాంస్కృతిక సంపద అని, కొత్త దేవాలయాలు నిర్మించుకుంటూనే పురాతన ఆలయాలను పరిరక్షించుకోవాలని, ఇందుకోసం హిందువులంతా పార్టీలకు అతీతంగా ముందుకు రావాలని, ఈ దేవాలయంనందు నెలవైయున్న శివలింగం ఋషులచే ప్రతిష్టించబడినదని, ఇంతటి మహిమాన్వితమైన శివుని దర్శనం పూర్వజన్మ సుకృతం అని,దేవాలయల పరిరక్షణ కోసం ధర్మ రక్షా ఫౌండేషన్ ముందుకు వచ్చి ధూప దీప నైవేద్యం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని, ఫౌండేషన్ అధ్యక్షులు అనుముల నవీన్ కుమార్ మరియూ సభ్యులను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు చింతకాయల అంజయ్య, సహా కార్యదర్శి కొండపల్లి సైదులు, సహా కోశాధికారి కడమంచి నగేష్ ,ఆలయ పూజారి మేకల శంకర్, పిల్లి కొండలు, నల్లబోతు లక్ష్మణ్, నల్లబోతు యాదయ్య, నారాయణచారి, రేఖా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# మూల్యాంకన కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలించిన - డీఈవో రమేష్ కుమార్

ఏప్రిల్ 7వ తేదీ నుండి పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-




పదో తరగతి జవాబుపత్రాల మూల్యాంకనం ఏప్రిల్ 7వ తేదీ నుంచి ప్రారంభం కానుందని, అందుకు అవసరమైన ఏర్పాట్లను సిద్ధం చేయాలని డిఇఓ రమేష్ కుమార్ అధికారులకు సూచించారు.

సోమవారం నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు కానున్న పదవ తరగతి జవాబు పత్రాల మూల్యాంకన కేంద్రాన్ని డిఇఓ రమేష్ కుమార్ సందర్శించారు.ఇప్పటివరకు వివిధ జిల్లాల నుంచి నాగర్ కర్నూల్ జిల్లాకు చేరిన పదో తరగతి జవాబు పత్రాలను భద్రపరిచిన గదికి వేసిన సీల్ నుడిఇఓ పరిశీలించారు.ఈ సందర్భంగా డిఇఓ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు కావలసిన బెంచీలు కుర్చీల ఏర్పాట్లతో పాటు, జవాబు పత్రాల కోడింగ్ తదితర అంశాలపై చర్చించారు.మూల్యాంకనం కోసం వచ్చే ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు, ఫ్యాన్లు ఏర్పాటు,ఎవరైనా అనారోగ్యానికి గురైతే ప్రథమ చికిత్స అందించేందుకు వైద్యారోగ్య శాఖ ద్వారా ఏఎన్ఎం, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు, తిరిగి 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు స్పాట్ నిర్వహించేలా ఈ సమయంలో ఇతర వ్యక్తులను లోనికి అనుమతించరాదని, స్ట్రాంగ్ రూమ్ వద్ద డ్యూటీలో ఉన్న బందోబస్తు పోలీసుకు సూచించారు. మూల్యాంకన విధానాన్ని పరిశీలించేందుకు అన్ని గదుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎస్ఎస్సి స్పాట్ కు పకడ్బందీ ఏర్పాటు చేయాలని డిఇఓ సూచించారు. డీఈఓ వెంట పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, సహాయ అధికారి సత్యనారాయణ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి టిబి పట్ల పట్ల అవగాహన ర్యాలీ

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 24 / భద్రాద్రి కొత్తగూడెం జిల్లా






క్షయ వ్యాధి (టీబీ) పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం లో ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు . ఈ ర్యాలీలో వైద్య సిబ్బంది, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ, చికిత్సపై అవగాహన కల్పించే ప్లకార్డులు ప్రదర్శించారు. టీబీ వ్యాధి పట్ల అపోహలు తొలగించి, సరైన సమయంలో చికిత్స తీసుకోవడం వల్ల వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని నినాదాలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్( డిఎం అండ్ హెచ్ ఓ) మాట్లాడుతూ, టీబీ వ్యాధి నిర్మూలనకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. టీబీ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని, ఉచితంగా చికిత్స అందిస్తామని చెప్పారు. టీబీ వ్యాధి నివారణకు ప్రజలు సహకరించాలని కోరారు.ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించే నాటికలు ప్రదర్శించారు. టీబీ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెంచేందుకు తమవంతు కృషి చేస్తామని తెలిపారు. మరియు ఈ వ్యాధికి మందులు వాడుతున్నంత కాలం పోషణ భత్యం నిమిత్తం నీ క్షయ పోషణ యోజన పథకం ద్వారా నేరుగా పేషంట్ ఎకౌంట్లో ప్రతినెల 1000 రూపాయలు జమ చేయబడతాయని తెలిపారు. మరియు డాక్టర్ బాలాజీ ఈ వ్యాధి రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఈ ర్యాలీ లో డాక్టర్స్, నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు, ఏఎన్ఎమ్స్, ఆశ వర్కర్లు ,టీబీ అలర్ట్ ఇండియా ఎన్జీవో, ఎన్ టి ఈ పి ,స్టాఫ్ పాల్గొన్నారు. ర్యాలీ విజయవంతం కావడంతో, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో టీబీ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెరిగిందని చెప్పవచ్చు.

# బాధిత కుటుంబానికి అంగన్వాడీ ఉద్యోగం

ఉపాధి హామీ గోడకూలి 4సం"రాల చిన్నారి సాయి తేజ మృతి అల్లాపూర్ గ్రామంలో విషాద శాయాలు నిమురుకున్నాయి.చిన్నారి మృతి పట్ల జిల్లా కలెక్టర్ తో పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడి అంగన్వాడీ కేంద్రలో తల్లికి ఆయా ఉద్యోగం.

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అల్లాపూర్ గ్రామ పరిధిలో ఉపాధి హామీ గోడకూలి నాలుగు సంవత్సరాల చిన్నారి చనిపోవడం చాలా బాధాకరం.ఈ విషయం తెలుసుకున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తను ఢిల్లీలో ఉన్నందున,జిల్లా కలెక్టర్ ప్రతి జెన్ తో మాట్లాడి మృతుడి తల్లికి అంగన్వాడి కేంద్రంలో ఆయా పోస్ట్ ఇప్పిస్తానని మాట ఇవ్వడం జరిగింది.అదేవిధంగా కుల్కచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు ద్వారా అంత్యక్రియల నిమిత్తం 5000 ఆర్థిక సాయం అందించిన స్థానిక ఎమ్మెల్యే టిఆర్ఆర్.ఈ కార్యక్రమంలో రవీందర్ నాయక్, భీంభాస్కర్, తదితరులు ఉన్నారు.

## నేనావత్ పాండు నాయక్ మృతి చాల బాధాకరం రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్.

ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 24 కొండమల్లేపల్లి



దేవరకొండ మండలం లోని గన్యానాయక్ తండా గ్రామంలోని సీతారాం తండా కు చెందిన నేనావత్ పాండు నాయక్ మృతి చాల బాధాకరం అని %దీ=ూ% రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ అన్నారు నేనావత్ పాండు నాయక్ మృత దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించి వారి కుటుంబ సభ్యులకు 20,000 వేల రూపాయలు అందజేశారు పాండు నాయక్ కుటుంబానికిఅండగా ఉంటానని భరోసా ఇచ్చారు అనంతరం పాండు నాయక్ అంతిమ యాత్ర లో పాడే మోశారు .ఆయన వెంట పలువురు నాయకులూ ఉన్నారు

## అలివేలు మంగ పద్మావతి దేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అలివేలు మంగ పద్మావతి దేవి వారల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఈరోజు ఉదయం సుప్రభాతం, గణపతి పూజ,శ్రీశ్రీశ్రీ వెంకటేశ్వర స్వామి వారికి విశేష పంచామృత అభిషేక మరియు సహస్రనామ పుష్పార్చన కార్యక్రమం ద్వజారోహణం మరియు హెూమం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. తదుపరి అన్నసంతార్పురం చేయడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి విశేష భక్తులు రావడం జరిగినది ఈ కార్యక్రమానికి దేవాలయ కమిటీఅధ్యక్షులు నాగిల రామచంద్రం ప్రధాన కార్యదర్శి ఊదరి శంకర్.సభ్యులు ఎలక రాజు నాగరాజు.చింతల ప్రభాకర్ రెడ్డి కానుగు శేఖర్ ముదిరాజ్.బత్తుల శ్రీశైలం గౌడ్.గుజ్జుల సురేందర్ రెడ్డి. నాంపల్లి శ్రీనివాస్ గుప్తా. ఉష్కాగుల శ్రీనివాస్.ఆరుట్ల లింగస్వామి.నకరికంటి శ్రీశైలం. ఉదరి యాదయ్య.నల్ల గణేష్. బడుగు పద్మ.ఉయ్యాల పల్లవి. ఊదరి మారయ్య. గట్టు పవన్.చెవ్వగొని మహేష్ గౌడ్.బాల్యంవెంకటాచలపతి. చిక్క నరసింహ.గ్రామ ప్రముఖులు భక్తులు విచ్చేసి ఇట్టి కార్యక్రమాన్ని జయప్రదం చేసినారు.

## తోమాలపల్లి గ్రామంలో హనుమాన్ టెంపుల్ దగ్గరచెట్లనుపెంచుతున్నతెలుగురామచంద్రయ్య

ప్రజా గొంతుక పెబ్బేరు :



పెబ్బేరు మండలం తోమాల పల్లి గ్రామం ప్రతిరోజు మొక్కలకు నీరును అందిస్తున్న తెలుగు రామచంద్రయ్య మొక్కలు మనకు ఆక్సిజన్ ఇస్తాయి. అలాగే మొక్కలు కార్బన్డయాక్సైడ్ పీల్చుకొని మనకు ప్రాణవాయువును ఇస్తాయి. నీడనిస్తాయి. అని ప్రతి ఒక్కరూ మొక్కలను పెంచాలి. అని ఆయన మొక్కల వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు.




# క్షయ వ్యాధిని నిర్మూలీద్దాం..

ప్రభుత్వ ఆసుపత్రి, కేజీబీవీ పాఠశాలలో ప్రపంచ,జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమముపై అవగాహనా సదస్సు. ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మాధురి

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో ప్రపంచ,జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమముపై అవగాహనా సదస్సును కుల్కచర్ల కస్తూరిబా పాఠశాల నందు క్షయ వ్యాధిపై విద్యార్థులకు టిబి యొక్క వ్యాధి లక్షణాలు మరియు వ్యాధి రకం ఎలా ఉంటదని ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ మాధురి నిర్వహించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెండు వారాలు మించి దగ్గు జ్వరం బరువు తగ్గడం ఆకలి లేకపోవడం తెమ్మెడలో రక్తం పడడం దీని లక్షణాలని అన్నారు.అదేవిధంగా జ్వరం,బరువు,తగ్గడం,ఆకలి లేకపోవడం లక్షణాలు.పరీక్ష చేయడానికి మన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కుల్కచర్లలో క్షయ నివారణ కోసం మందులు గాని ప్రతి నెల పౌష్టికాహారం కోసం టీబీ రోగులకు రూ.1000 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి దేవి,మరియు ఉపాధ్యాయులు,విద్యార్థులు,హెల్త్ అసిస్టెంట్ వెంకట్,టిబి సూపర్వైజర్ గోపాల్,టిబిహెల్త్ విజిటర్ రాజు నాయక్,మహేశ్వరి, పిహెచ్ఎన్ స్వరూప రాణి,స్టాఫ్ నర్స్ సాజన్,ఏఎన్ఎం శ్రీలత, చంద్రకళ,మంగమ్మ,ల్యాబ్ టెక్నీషియన్ నవీన్,సిరాజ్, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో పర్యావరణం పై జలమండలి జంట కమిషనర్లకు విజ్ఞప్తి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




పర్యావరణాన్ని కాపాడే విషయంలో జిహెచ్ఎంసి అధికారులు నాణ్యతలేని ప్లాస్టిక్ కవర్లను ఇస్తార్లను నిర్మూలించాలని తయారీ పరిశ్రమలపై హెూల్సేల్ దారులపై కఠిన చర్య తీసుకోవాలని ఫంక్షన్ హాల్స్ హెూటల్స్ ఆసుపత్రులపై నిగా ఉండాలని వారాంతపు సంతలలో మైక్ ద్వారా ప్రచారం చేయాలని విజ్ఞప్తి చేసిన కోలా రవీందర్ ముదిరాజ్. జలమండలి ఎండిని కలిసి గ్రేటర్ పరిధిలో ఉన్నటువంటి చెరువుల్లో మట్టి ప్లాస్టిక్ తో నిండి గిన్నెలా మారి గ్రౌండ్ వాటర్ భూమిలోకి పోకుండా అయిందని కావున ఉన్నటువంటి చెరువుల్లో మట్టిని తొలగించి గ్రౌండ్ వాటర్ పెరిగే విధంగా రెవెన్యూ అండ్ జలమండలి ఇరిగేషన్ శాఖతో సమన్వయం పరుచుకొని అట్టి మట్టిని తొలగించినట్లు అయితే మనము గ్రౌండ్ వాటర్ పెంచొచ్చు బావి తరాలకు ఒక సంవత్సరం వర్షం పడకున్నా మనం బతకగలమని నీటిని ఎద్దడిని ఎదుర్కొనగలమని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పర్యవణ సామాజిక కార్యకర్త కోలా రవీందర్ ముదిరాజ్ తో పాటు రాములు,అనిల్ లు పాల్గొన్నారు.



# శ్రీశ్రీ సేవాలాల్ గుడి నిర్మాణానికి 42,000 వేలు విరాళం

ఐక్యతతో కూడిన సాల్విడ్ పరిధిలని డిప్లనాయక్ తాండ వాసులు రమేష్,రవి నాయకులు కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం సాల్విడ్ గ్రామ పరిధిలోని డిప్లనాయక్ తాండ వాసులు రమేష్ నాయక్,రవి నాయక్ ఐక్యతతో కూడి శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్,మరియమ్మ గుడి నిర్మాణానికి 42,000 వేలు విరాళం అందించారు.ఈ సందర్భంగా విట్టల్ నాయక్ మాట్లాడుతూ నూతన దేవాలయ నిర్మాణానికి తండాలోని పెద్దలు, యువకులు ప్రతి ఒక్కరు పూనుకొని ముందుకు వచ్చి సముచితంగా గుడి నిర్మాణంలో భాగస్వాములు కావడం గర్వంగా ఉందని అన్నారు.అదేవిధంగా ఈ గుడి నిర్మాణానికి ఎల్లప్పుడూ గ్రామ ప్రజలు, తండా వాసులు సహకారాలు అందిస్థారని ఆశిస్తున్నామని అన్నారు.నూతన దేవాలయ నిర్మాణానికి ఇంకా ఎవరైనా ముందుకు వచ్చి విరాళాలు ఇవ్వగలరని కోరినారు.ఈ కార్యక్రమంలో గుడి నిర్మాణ కమిటీ కార్యనిర్వాహక సభ్యులు,మీసేవ భరత్,తండా ప్రజలు తదితరులు ఉన్నారు.



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

జిడబ్ల్యూఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్

పది వేల గ్రామ పంచాయితీల పోస్టులను నియమించినందుకు

వీఆర్వో,వీఆర్ఎల్ ను కూడా క్రమబద్ధికరించినందుకు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన జిడబ్ల్యూఎంసి 3వ డివిజన్ కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్.అనంతరం కార్పొరేటర్ జన్ను షిభారాణి-అనిల్ కుమార్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రము లో గ్రామపంచాయతీ పోస్టులను నియమించి వీఆర్వో,వీఆర్ఎల్ ల వారి పై వున్న ప్రేమను చాటుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పట్ల అన్ని విధాలుగా ముందు వుండి నడిపిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు.ఈ నిర్ణయ%శీ% గొప్ప నిర్ణయం అని వీఆర్వో,వీఆర్ఎల్ తమ ఆనందాన్ని పంచుకోవడం జరిగింది.10,954 జీపీఓ పోస్టులకు గ్రీన్ సిగ్నల్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసిన ఆర్థిక శాఖ వీఆర్వోలు,వీఆర్ఏలుగా పనిచేసిన వారికి మొదటి ప్రాధాన్యత జీపీఓ పోస్టులకు 6 వేల మంది పాత వీఆర్వో,వీఆర్ఏలు సుముఖత మిగిలిన పోస్టులను డిగ్రీ అర్హతతో డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఉంటుంది అన్నారు.




## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్, సన్నాహక సమావేశం

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గంలో బాలానగర్ సామ్రాట్ హెూటల్ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధన్ జిల్లా సన్నాహక సమావేశ కార్యక్రమం నిరహించారు. పిసిసి కోఆర్డినేటర్ ఇంచార్జ్ లుగా చౌహన్ శివ, కృష్ణఫణి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.మేడ్చల్ జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ లు కోలన్ హనుమంత్ రెడ్డి,బండి రమేష్, వజ్రష్ యాదవ్, పరమేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సత్యం శ్రీరంగం, లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సి మరియు ఎస్టీ సెల్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ,నాయకులు, ఐ.ఎన్.టి.యు.సి, నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## అపర భగీరథుడు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీలోని వేసవికాలంలోని నీటి కొరత తెలుసుకొని బత్తుల విప్లవ కుమార్ గౌడ్ చౌటుప్పల్ పట్టణ ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని తన సొంత నిధులతో తన భూమిలో బోరు వేయించి పట్టణ ప్రజల అవసరాల కొరకై బోరును మున్సిపాలిటీ కమిషనర్ కు అప్పజెప్పడం జరిగింది. కమిషనర్ మాట్లాడుతూ పట్టణ ప్రజల అవసరాలు తెలుసుకుని ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ ను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే నరసింహారెడ్డి, డిఈఈ రాములు, మాజీ ఉప సర్పంచ్ అన్నమోని గోవింద రాజు,సంతోష్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కృషి

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో గ్రామాలకు మహర్దశ.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలు. గ్రామ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యం.ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఆశన్న గౌడ్.



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సహకారంతో నాలుగు లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఇందిరమ్మ కమిటీ చైర్మన్ ఆశన్న గౌడ్ స్థానిక నాయకులతో కలిసి సిసి రోడ్డ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆశన్న గౌడ్ మాట్లాడుతూ..పరిగి ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామన్నారు. దశలవారీగా గ్రామంలోని ప్రతి వార్డులో సిసి రోడ్లు,సైడ్ డ్రైనేజీ పనులు చేపడతామని పేర్కొన్నారు.గ్రామాలు దేశానికి పట్టుకొమ్మలని గ్రామ అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమని కొనియాడారు. ముఖ్యంగా గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సమాజ సేవకుడు భాస్కర్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు శేషమోల వెంకటయ్య,రవికుమార్ గౌడ్,నల్ల రాజు ఎర్ర రాములు,జోగు వెంకటయ్య, నర్సపొల్ల అంజిలయ్య జోగు యెల్లప్ప,నల్ల సాయిలు,బోయిని రాఘవేందర్,జహంగీర్,పిట్ల నర్సింలు,నల్ల మైబు,ఖదీర్,బుర్ర అంజిలయ్య,గుడ్ల రాములు,దోమ రాములు,బోయిని నర్సిములు, కుమ్మరి దస్తయ్య,పొట్ట అంజిలయ్య,సలాం,రహీం పిట్ల నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ లు కోదండరాం జీవన్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామీణ వైద్యులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ఆర్ఎంపి పిఎంపి వ్యవస్థ గురించి గ్రామీణ వైద్యుల సమస్యల పైన శాసనసభ మండలి లో మాట్లాడిన ఎమ్మెల్సీ కోదండరాం,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి ఆర్ఎంపి పిఎంపి గ్రామీణ వైద్యులందరి తరపున కృతజ్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేసిన చౌటుప్పల్ మండల్ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్. సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ అనుభవ వైద్యులు యొక్క సమస్యలపై ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానం ప్రకారం గ్రామీణ వైద్యులకు న్యాయం చేయాలని కోరారు. అదేవిధంగా అసెంబ్లీలో గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలను లేవనెత్తి గ్రామీణ వైద్యులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలని గ్రామీణ వైద్యులకు న్యాయం చేయాలని వారు కోరారు. ప్రభుత్వం గ్రామీణ వైద్యుల సమస్యలపై చర్చ జరపాలని కోరారు.మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గ్రామీణ వైద్యులకు ఎలాగైనా గుర్తింపు ఇవ్వాలనే మంచి ఆలోచనతో ఆనాడు పార మెడిక్స్ గా గుర్తించి గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది.కానీ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి మరణ అనంతరం ఆగిపోవడం జరిగింది కాబట్టి మళ్లీ ఈ ప్రభుత్వంలో ట్రైనింగ్ మొదలుపెట్టి సర్టిఫికెట్లు ఇప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఆర్ఎంపి పిఎంపి వ్యవస్థ గురించి శాసనసభ మండలి లో గుర్తించి మాట్లాడిన ఎమ్మెల్సీ కోదండరాం,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కి గ్రామీణ వైద్యుల పక్షాన మరొకసారి ధన్యవాదాలు తెలియజేశారు.

## నాగిరెడ్డి మరణం బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటు ..పాశం గోపాల్ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..



బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వద్ది రెడ్డిగూడెం గ్రామానికి చెందిన మేకల నాగిరెడ్డి మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు సోమవారం ఆయన భౌతికయానికి పూలమాలలు వేసి సంతాపం వ్యక్తం చేశారు కుటుంబ సభ్యులను ఓదార్చారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

# సీతారామ ప్రాజెక్టు వాస్తవ పరిస్థితిని అధ్యయనం చేసిన సిపిఎం జిల్లా బృందం

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 24/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,



సీతారామ ప్రాజెక్ట్ నిర్మాణ పనుల వాస్తవ స్థితిగతులను సిపిఎం జిల్లా నాయకత్వ బృందం అధ్యయనం చేసింది. ప్రాజెక్టు నిర్మాణ కేంద్రమైన అశ్వాపురం మండలం కుమ్మరిగూడెం వద్ద ప్రారంభమైన ప్రాజెక్టు సందర్శన కార్యక్రమం ప్రాజెక్టు నిర్మాణంలోని కీలక ప్రాంతాలైన పంపు హౌస్ లు బి జీ కొత్తూరు, ములకల పల్లి మండలం పుసుగుడెం, కమలాపురం, చంద్రుగొండ మండలం ఎట్టిగుంట వద్ద ఉన్న పాయింట్, జూలూరుపాడు మండలం వినోబానగర్ ఉన్న పాయింట్ వరకు సందర్శన సాగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన పనులు ఇప్పటివరకు జరిగిన నిధుల ఖర్చు సాధించిన ఫలితాలు పై ప్రజలకు వాస్తవాలను వివరించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్ట్ పూర్తికాకుండానే ముఖ్యమంత్రి,మంత్రులు ఆగమేఘాలవీరీద నీటినిటిని విడుదల చేసి ప్రజలకు తప్పుడు సంకేతాలను ఇచ్చారని తెలిపారు.మరల ఇటివల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గోదావరికి గండికొట్టి కాలువలకు నీటిని విడుదలచేయటం అక్రమంకాదా? అని సిపియం జిల్లాకార్యదర్శి ప్రశ్నించారు? .పాలకులు మారిన ప్రతిసారి ప్రాజెక్టు నమూనాను మార్చుకుంటూ జిల్లా రైతులకు తీవ్ర నష్టం కలిగించేవిధంగా ప్రాజెక్టు నిర్మాణం,కాలువల నిర్మాణం సాగుతుందని సిపియం తెలిపింది.మ్మొదట భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభూములకు నీళ్ళు ఇచ్చి జిల్లాను సస్యశాంలం చేయాలని సిపియం డిమాండ్ చేసారు. ప్రాజెక్ట్ నిర్మాణం త్వరిత గతిన పూర్తి చేసి ముందు భద్రాద్రి జిల్లా చెరువులు కుంటలు నింపి ఇక్కడ రైతాంగానికి నీళ్ళు ఇచ్చిన తర్వాత నే ఖమ్మం జిల్లా కు నిరు తీసుకు పోవాలని ప్రభుత్వాన్ని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భూములకు విడుదల చేయకుండానే ఇతర ప్రాంతాలకు నీటిని తరలించడం సరైన పద్ధతి కాదని సిపిఎం పేర్కొన్నది. గోదావరి చెంతనే ఉన్నప్పటికీ జిల్లాలో అత్యధిక భాగం భూములు కి సాగునీటి కొరత తీవ్రంగా ఉందని ఇటువంటి నేపథ్యంలో జిల్లా ప్రగతికి మొదటి ప్రాధాన్యతని ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రాజెక్టు నిర్మాణంలో మొదట ప్రతిపాదించిన నమూనా లో రోల్లపాడు ప్రతిపాదన ఉన్నప్పటికీ కొత్త ప్రతిపాదన లో రోలపాటికి ఎటువంటి ప్రాధాన్యత లేకుండా నమూనాను మార్పు చేశారని సిపిఎం పేర్కొన్నది. ప్రాజెక్టు నిర్మాణ వ్యయానికి ప్రభుత్వం బడ్జెట్లో కేటాయిస్తున్న కేటాయింపులకు ఎటువంటి పొంతన లేకుండా ఉందని సిపిఎం పేర్కొన్నది. అవసరమైన బడ్జెట్ కేటాయింపు లేకుండా పనులు సకాలంలో పూర్తి కావని సిపిఎం నేతలు అభిప్రాయపడ్డారు. నిధులు కేటాయింపు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు కోర్టు ఆదేశాల ప్రకారం వెంటనే నష్ట పరిహారం ఇవ్వాలని కోరారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. సీతమ్మ సాగర్ ప్రాజెక్ట్ ఉమ్మడి ఖమ్మం జిల్లాకు వరప్రసానిగా మారాలని సిపిఎం అభిప్రాయపడుతుందని తెలిపారు. అయితే ఉమ్మడి జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతను పూర్తి చేయడం కోసం కృషి చేయాలని సిపిఎం డిమాండ్ చేస్తుంది. ప్రాజెక్టు నిర్మాణంపై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సిపిఎం జిల్లా మంత్రులకు విజ్ఞప్తి చేసింది ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో ప్రాజెక్టు నిర్మాణ కేంద్రంతో పాటు బిజీ కొత్తూరు లోని పంప్ హౌస్ లను సదర్శించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య, ఎ జె రమేష్, జిల్లా సీనియర్ నాయకులు ఎల్లమంచి రవికుమార్, సర్గం బాల నరసయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మచారి ఎంబి నర్సారెడ్డి కారం పుల్లయ్య అన్నవరపు సత్యనారాయణ రాపాకుల శ్రీనివాస్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గద్దల శ్రీనివాస్, నిమ్మల వెంకన్న, అమ్మగారి పల్లి సర్పంచ్ పాయం భద్రయ్య సిపిఎం, మండల కార్యదర్శి నరసింహారావు, సత్రం పల్లి సాంబశివరావు రైతు సంఘం నాయకులు బొల్లి సూర్యచంద్రరావు సిపిఎం అశ్వాపురం మండల నాయకులు మోకాళ్ళ రమేష్ అశోక్ రెడ్డి అశోక్ రెడ్డి సుధాకర్ రెడ్డి సంబిరెడ్డి రాములు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞాపకార్థం సందర్భంగా ఆదరణ సేవ ఫౌండేషన్ లో అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో కీర్తిశేషులు గారపాటి అమ్మాజీ జ్ఞాపకార్థం సందర్భంగా కుమారుడు కోడలు శివకుమార్ భవాని వృద్ధుల కి మతిస్థిమితం లేని వారికి మహోన్నతమైన అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి భోజనం అందజేసిన కుటుంబ సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు అమ్మాజీ పవిత్ర ఆత్మకి శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్ భవాని పాల్గొన్నాడు.

# ప్రజావాణికి 38 ఫిర్యాదులు

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 24( ప్రజా గొంతుక):



ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వివిధ సమస్యల పరిష్కారం కోసం జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు సమర్పించిన దరఖాస్తులను జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ,నర్సింగ రావు లతో కలిసి జిల్లా కలెక్టర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజలు అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల నుంచి మొత్తం 38 అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ శ్రీనివాస రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్రో ను సందర్శించిన మరికల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు

ప్రజాగొంతుక,చౌడాపూర్:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరికల్ కు చెందిన జీవ శాస్త్రం ఉపాధ్యాయుడు మల్లప్ప ఆధ్వర్యంలో విద్యార్థులు శారద ,శైలజ, వర్షిని, నందిని, విష్ణు ఆంధ్రప్రదేశ్,శ్రీహరికోట లోని ఇస్రో ను సందర్శించి అక్కడ ఉన్న రాకెట్స్ ను ప్రయోగించే విధానం వాటి య్నెక్క ప్రాముఖ్యతను రెండు రోజులు అక్కడే ఉండి శాస్త్రవేత్తలను గైడ్ లను సంప్రదించి వాటి పని తీరును ఉపయోగాలను అడిగి తెలుసుకున్నారు. ఇస్రోను సందర్శించినందుకు విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాల విద్యార్థులను మల్లప్ప శ్రీహరికోట కు తీసుకువెల్లిన%శీ%దుకు జిహెచ్ఎం సర్వమంగళ, ఉపాధ్యాయులు సరస్వతి, విజయలక్ష్మి, శైలజ,రామకృష్ణ,వెంకటయ్య, పాండురంగయ్య చారి, రాజు, మల్లయ్య,శివప్రసాద్, హన్మయ్య,శశిధర్ తదితరులు అభినందించారు.

# మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలి

గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 24( ప్రజా గొంతుక):



సోమవారం జిల్లా కేంద్రంలోని జిల్లా మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి గంటా కవితా దేవి ముఖ్యఅతిథిగా పాల్గొని, సభలో మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధి దిశగా ఎదగాలని, ఉన్నత లక్ష్యాలను సాధించాలని, ఆర్థిక స్వావలంబన కలిగి ఉండాలని, పొదుపు సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే అవకాశాలను పథకాలను సద్వినియోపరుచుకొని జీవితంలో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలు సాధికారత సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలు ఆర్థికంగా బలపడాలని మరియు వారి యొక్క చట్టాల గురించి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్.డి.ఓ నర్సింగరావు, జిల్లా మహిళా అధ్యక్షురాలు సంగీత తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ పనిముట్లకు మహిళా రైతుల నుండి దరఖాస్తు స్వీకరణ ..ఏవో మాధవరెడ్డి ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు ..వ్యవసాయ యాంత్రీకరణలో భాగంగా మహిళా రైతులకు ఎస్ ఎమ్ ఎ ఎమ్ పథకం ద్వారా 50 శాతం రాయితీ పై వ్యవసాయ పనిముట్లు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కంచర్ల మాధవ్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళా రైతులు ధరఖాస్తు ఫారం, పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్.సీ జిరాక్స్ (ట్రాక్టర్ సంబందిత పనిముట్లకు మాత్రమే), పాస్ పోర్టు సైజ్ ఫోటో తో ఈనెల 26 లోపు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు. పట్టాదారు పాసు బుక్ మహిళా రైతుల పేరు మీదనే ఉండాలని తెలిపారు.

## అక్రమ అరెస్టులు సరికావు.

### సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 24:ఆశ వర్కర్స్ కు బడ్జెట్ లో ఫిక్స్ వేతనం రూ 18,000 వేల రూపాయలు కేటాయించాలని రాష్ట్ర కమిటి పిలుపు మేరకు ఛలో కమిషనరేట్ వెళ్తుండగా అక్రమంగా అరెస్టులు చేయడం ప్రభుత్వానికి తాగదని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. మహేందర్ రెడ్డి మండిపడారు. ఈ సందర్బంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశ వర్కర్లకు ఫిక్సుడు వేతనం రూపాయలు రూపాయలు 18,000 / బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించే వరకు ఇక్కడి నుంచి కదిలేదే లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు .ఆశ వర్కర్లకు ఇన్సూరెన్స్ 50 లక్షలు వర్తింపచేయాలని, అదనపు పనులకు అదనపు వేతనం ఇవ్వాలని ,పారితోషకం లేని పనులను ఆశ వర్కర్లతో చేయించరాదని ఆశ వర్కర్లపై అధికారుల వేధింపులు ఆపాలని, పిఎఫ్ - ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ,పండగ సెలవులు, వారాంతపు సెలవుల కు సర్కులర్లు ఇవ్వాలని , ఆశలకు ప పనిభారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు.మెదక్ జిల్లాలో ఉన్న పోలీస్ స్టేషన్ లో ఆశలు అరెస్టు అయ్యారని వారిని వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## పాపన్నపేట మండల ఆర్యవైశ్య సంఘం కమిటీఎన్నిక





ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 24)పాపన్నపేటజిమండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీని సోమవారం పాపన్నపేటలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా. అధ్యక్షులుగా కొత్తలింగాయిపల్లికి చెందిన కొత్త వెంకటేశం,ప్రధాన కార్యదర్శిగా బెజుగం విఠలేశ్వర్, కోశాధికారిగా రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల మహిళా సంఘం కమిటీ అధ్యక్షురాలిగా కొత్త సరస్వతి, ప్రధాన కార్యదర్శిగా స్వప్న, కోశాధికారిగా జ్యోతి ఎన్నికయ్యారు.సంఘం నాయకులు నూతన కమిటీని సన్మానించారు.అధ్యక్షుడు వెంకటేశం మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.కొత్తపల్లి, పాపన్నపేట,చీకోడ్ సొసైటీ అధ్యక్షులు రమేష్ గుప్త, మల్లేశం,దత్తరాజు, పాపన్నపేట గ్రామ సంఘం అధ్యక్షుడు రాజేశ్వర్ గుప్త, సంఘం నాయకులు అశోక్, రాజ్ కుమార్,రవీందర్, శ్రీనివాస్,రాములు, తదితరులున్నారు.

## ఉపాధి హామీ స్థలాలలో వసతులు కరువు



ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడుఎలిగేడు మండలం దూళికట్ట గ్రామంలో పెరుగుతున్న ఎండల తీవ్రతతో ఉపాధి హామీ కూలీలు అల్లాడుతున్నారు పని ప్రదేశాల్లో టెంట్లు ఏర్పాటు చేయాలి, ఓ ఆర్ ఎస్ మెడికల్ కిట్ లో అందుబాటులో ఉంచాలి కల్పించాలనే నిబంధనలు ఎక్కడ కనిపించడం లేదు. అసలే బానుడు ఉగ్రరూపం ప్రదర్శించడం మరోవైపు సౌకర్యాల లేనితో కూలీలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. ఎండలు మార్చ్ లో తీవ్రంగా ఉన్న ఉపాధి హామీ కూలీలు ఇబ్బంది పడకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. కానీ వారి నిర్లక్ష్యంతో ఉపాధి హామీ కూలీ లు పనిచేసే చోట సౌకర్యాలతో పాటు శక్తిని ఇవ్వడానికి ఓఆర్ఎస్ పౌడర్ ప్యాకెట్లు అందుబాటులో ఉండాలి క్షేత్ర స్థాయిలో ఇలాంటి ఆనవాళ్లు ఎక్కడ కనిపించడం లేదు ఉపాధి కూలీలు సేదతీరాలంటే చెట్లు పుట్టలను వెతుక్కోవాల్సిన పరిస్థితి నెలకొంది. పై విషయమై మండల్ ఎంపీడీవో వివరణ కోరగా ఎక్కడన్నా సౌకర్యాలు లేకుంటే ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు.

# జీతం లేక రోడెక్కిన ఉపాధ్యాయులు




ప్రజా గొంతుక మార్చి 24 డివిజన్ ప్రతినిధి దేవరకొండ జిల్లా నల్గొండదేవరకొండ మండలంలోని మైనంపల్లి గేటు దగ్గర గల ఎంఎన్ విద్యామందిర్ స్కూల్ లొ పని చేస్తున్న టీచింగ్,నాన్-టీచింగ్ సిబ్బంది కి గడిచిన అయిదు నెలల నుండి యజమాని నరేష్ చారి జీతాలు ఇవ్వక ఇబ్బంది పెడుతున్నారని వారు వాపోయారు.ఇంకా ఒక నెల అయితే స్కూల్ అయిపోతుందని తర్వాత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు.మీరు అనుకున్న టైం కు జీతం రాదు నేను అనుకున్న టైం కు జీతం వేస్తా అని కనీస మర్యాద లేకుండా మాట్లాడతారని అన్నారు.ఏ టీచర్ జీతమడిగితే ఆ టీచర్ ని నిర్దాక్షిణంగా తీసివేస్తాడని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దె ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రశ్నార్ధకం అయిందని వారు తమ గోడును వెల్లబోసుకున్నారు.అందరం జీతం అడిగితే రేపు మాపు అని దాటవేస్తున్నారని తెలిపారు. అందరం ఖచ్చితంగా అడిగితే మిమ్మల్ని ఏ స్కూల్లో పనిచేయకుండా చేస్తానని స్కూలు యజమాని నరేష్ చారి బెదిరిస్తున్నాడని,జీతం అడిగితే మాకు కనీసం మర్యాద ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎంఎన్ విద్యా మందిర్ స్కూల్ లొ గత సంవత్సరం నుండి కూడా ఇలాంటి సమస్యను ఎదుర్కొంటున్నట్లు వారు తెలిపారు.ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయవలసిన మండల విద్యాధికారి కూడా మా గోడు పట్టించుకోవడం లేదని చెప్పారు.అయిదు నెలల నుండి జీతం లేక మేము చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు చెప్పారు.ఈ సమస్య నుండి మమ్మల్ని గట్టేక్కించాలని వాళు మీడియా ముందు వాపోయారు.ఎవరైనా ఉన్నతాధికారులు స్పందించి మాకు న్యాయం చేయాలని కోరారు.పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఐదు నెలలు ఆగామని తెలిపారు.ఇన్ని రోజులు పిల్లల భవిష్యత్తు గూర్చి ఆలోచిస్తే మాకు భవిష్యత్తు లేకుండా పోతుందని వాపోయారు.ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే నిరవధిక బంద్ చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచింగ్,నాన్-టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ చట్టాన్ని మోడీ నీరుగార్చే ప్రయత్నాన్ని కి వ్యతిరేకంగా ఐక్యంగా పోరాడుదాం.

### ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య.







ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు2005లో కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వ్యవసాయ కూలీలకు జీవన ఉపాధి కల్పించడానికి గ్రామీణ ఉపాధి హామీ చట్టం తీసుకొచ్చిన ఆనాటి కాంగ్రెస్ ప్రతి ఒక్కరికి వ్యవసాయ కూలీలకు జాబ్ కార్డు ఇవ్వాలని. వందరోజుల పని దినాలు కనిపించాలని ప్రవేశపెట్టిన పథకాన్ని ఈనాటి బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం నీరుగార్చే ప్రయత్నం చేస్తుందని అఖిలభారత ప్రగశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి బందెల వెంకయ్య అన్నారు. చింతకాని ఎంపీడీవో కార్యాలయం ముందు 500 మంది వ్యవసాయ కార్మికులు, మహిళలతో రెండు గంటలపాటు ధర్నా నిర్వహించి నారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బందెల వెంకయ్య మాట్లాడుతూ బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కుట్రతో చట్టాలను రద్దు చేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. వ్యవసాయ కూలీలకు కొలతలతో సంబంధం లేకుండా ప్రతి కూలికి ప్రస్తుత చట్ట ప్రకారం ఇవ్వవలసిన 300 రూపాయల నుండి ఏ కొరివి లేకుండా హాజరైన ప్రతి కూలీకి ప్రస్తుత పెరిగినటువంటి నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా 600 రూపాయలు పెంచాలనిపని ప్రదేశంలో టెంట్లు సామాగ్రి సమకూర్చాలని.వ్యవసాయంలో యాంత్రికరణ పెరగడం వలన పెరిగిన పనిని దినాలు సరిపోవడం లేదని అన్ని దినాలు కూడా 100 రోజుల నుండి 200 రోజులు పెంచాలని. అరులైన పేదలందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని. పని ప్రాంతాలలో ప్రమాదం జరిగితే ఆ కూలికి హాస్పటల్ నుండి ఇంటికి వచ్చేవరకు వైద్య ఖర్చులు ప్రభుత్వం భరించాలని. ఉపాధి హామీ కూలీలకు పనికి సంబంధించి గడ్డపార.పార ఓఆర్ఎస్ పాకిట్లు టెంట్లు మొదలగును సమకూర్చాలని. ఉపాధి కూలీలకు జీవిత బీమా 25 లక్షల సౌకర్య ప్రభుత్వ కల్పించారు. వ్యవసాయ కూలీ పిల్లలకు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య వైద్యాన్ని సౌకర్యం కల్పించాలి. సీనియర్ మ్యాట్లని ఫీల్డ్ అసిస్టెంట్లుగా ప్రమోట్ చేయాలి. పని చేసే ప్రాంతంలో చిన్న పిల్లలకు రక్షణగా ఆయాలను ఏర్పాటు చేయాలి. ఉపాదామి కూలీలకు గతంలో ఇచ్చినట్లు ప్లే స్లిప్పులు వారం వారం ఇవ్వాలి.ఆధార్ కార్డు లింక్ జీ ఒ ని వెంటనే రద్దు చేయాలి.ఉపాదిహామీ కూలీలపై పని ప్రదేశంలో వివక్ష ప్రశ్నించిన వారిపై కక్ష సాధింపు చర్యలు ఫీల్డ్ అసిస్టెంట్లు మానుకోవాలి. పై డిమాండ్ల పరిష్కరించకపోతే రాబోవు రోజుల్లో ఉపాధి హామీ కూలీలతో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని బందెల వెంకయ్య హెచ్చరించారు.ఉపాధి హామీ కూలీల సమస్యలపై చింతకాని మండల ప్రజా పరిషత్ అధికారి శ్రీనివాసరావు సమస్యలతో కూడిన వినతిపత్రం ప్రజావాణి కార్యక్రమంలోఇవ్వటం జరిగినది. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి. రాష్ట్ర నాయకులు కోలేటి నాగేశ్వరరావు. ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్ శిరోమణి .అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకే ఎంఎస్) ఖమ్మం జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఖమ్మం డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ. ప్రగతిశీల మహిళా సంఘం (పి. ఓ .డబ్ల్యు) ఖమ్మం జిల్లా కార్యదర్శి ఆవుల మంగతాయి. రాష్ట్ర నాయకురాలు పి శోభారాణి. ఏఐపీకే ఎంఎస్ ఖమ్మం డివిజన్ అధ్యక్షులు కూరాకుల నరసయ్య కార్యదర్శి కే పాపారావు షేక్ హుస్సేన్ బి గోపి. అని గాని కృష్ణ. కంచర్ల శ్రీను నారపొంగు తిరుమల చిత్రాభారతి షేక్ జానీ జోష్న వీరా కుమారి గంధం విమల చల్ల నరసమ్మ దేవర భాగ్యమ్మ పడిశాల శేషయ్య అన్నే పోగు తిరుపతిరావు అప్పారావు కంచర్ల కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## తాటికొల్ గ్రామంలో సాండ్ టాక్స్ ని నిలిపివేయాలని కలెక్టర్ కార్యాలయలో వినతిపత్రం అందజేత



ప్రజా గొంతుక మార్చి 24 డివిజన్ ప్రతినిధి సిరం దాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

స్పందించిన మైనింగ్ ఏ డి, వెంటనే నిలిపివేయాలని ఉత్తర్వులు జారీతాటికొల్ గ్రామంలో సాండ్ టాక్స్ ని నిలిపివేయాలని గ్రామ పెద్దల సమక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు... వినతిపత్రం పరిశీలించి టి ఎస్ ఎం డి నల్లగొండ ఏడి జాకోబ్ వెంటనే స్పందించి సండ్ టాక్స్ ని నిలిపివేయాలని ఉత్తర్వులు జరిచేశారు..ఈ సందర్భంగా ఏ డి జాకోబ్ దరఖాస్తుదారులతో మాట్లాడారు.. అక్రమ ఇసుకను కాపాడే బాధ్యత గ్రామ ప్రజలదేనని అన్నారు.. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ తాటికొల్ గ్రామ సహజవనరు అయిన ఇసుకను ప్రభుత్వం వారు ఎస్ ఏ ఎన్ డి టి ఏ ఎక్స్ కు అనుమతి ఇవ్వడం జరిగినది. ఇట్టి ఇసుకను తీయడం వలన భూగర్బజలాలు తగ్గి త్రాగునీరు, సాగునీరు కొరత ఏర్పడుతుంది. గ్రామములో సుమారు ఏడు వేల జనాభా కలదు. ఈ జనాభాలో దాదాపు 1000 మంది వాగులో ఉన్న బోర్ వాటర్ ద్వారా 500 ఎకరాలు సాగుచేస్తూ జీవనం సాగిస్తున్నారు. అదేవిదముగా వాగులో వున్నా ఎనిమిది బోర్ల ద్వారా గ్రామ ప్రజలు త్రాగడానికి, ఇతర అవసరాలకు నీటిని పొందుతున్నాము. ఎస్ ఏ ఎన్ డి టి ఏ ఎక్స్ ఆన్ లైన్ చేయడం ద్వారా త్రాగునీటికి కొరత ఏర్పడుతుంది. గతంలో కూడా ఇలాంటివి చేయగా తమరికి ఫిర్యాదు చేసినాము. ఫిర్యాదును పరిశీలించి, ఇసుక అక్రమ రవాణాలను నిలిపివేయాలని ఆర్డర్ చేసి ఉన్నారు. ప్రస్తుతం మరల ఎస్ ఏ ఎన్ డి టి ఏ ఎక్స్ ఆన్ లైన్ ను వెబ్ సైట్ నందు పొందు పరచడం జరిగినది. ఇట్టి విషయము గ్రామస్తులకు , గ్రామ పంచాయితీకి ఎలాంటి సమాచారం లేకుండా, గ్రామ కార్యదర్శి ప్రభుత్వానికి తప్పుడు సమాచారం ఇవ్వడం జరిగినది. ఇసుక ఆన్లైన్ కావడం వలన భూగర్భ జలాలు ఇంకిపోయి, త్రాగునీటి సమస్య తీవ్రస్థాయికి చేరుకొని కరువు పరిస్థితులు ఏర్పడడం జరుగుతుంది.. ఈ సందర్భంగా మా అభ్యర్థనను స్వీకరించి వెంటనే ఎస్ ఏ ఎన్ డి టి ఏ ఎక్స్ ను రద్దు చేయాలనీ కోరారు..ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మరుపాకుల నారయ్య, బొడ్డు లక్ష్మయ్య, జూలూరు రేణు గౌడ్,బొడ్డు గోపాల్ గౌడ్, పబ్బు సైదులు,దమ్మోజు కనకచారి,పల్స కాటం గౌడ్,పాలకూర్ల బాలయ్య,ఎరుకల బాలరాజ్, ఎరుకల అశోక్, మరుపాకుల సురేష్,హన్మంత్ మధు,జూలూరు ఆంజనేయులు,జూలూరు ముత్యాలు, జూలూరు ధనరాజ్, పల్స అంజి,జూలూరు రాకేష్,గిరి శంకర్, తదితరులు పాల్గొన్నారు



# బిఆర్ఎస్ నాయకులారా

# బుద్ధిమాంద్యం ఉన్నది మీకె..

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ.బుద్ధి మాంద్యం ఉన్నది బిఆర్ఎస్ నాయకులకె అన్నారు.మధిర మండలంలో మున్సిపాలిటీ లో ఉన్న గ్రామాలు గాక 27 గ్రామాలు ఉన్నవి ఆ గ్రామంలో వరి, మొక్కజొన్న, మిరప తోటలు ఉన్నాయి, వాటిలో ఎన్ని గ్రామాల్లో వరి పండింది మొక్కజొన్న పండిందో చూద్దాం రండి అన్నారు..రైతు బాధలు రైతుకే తెలుస్తాయి పొలంలో ఏదో ఒక మూల నీళ్లు అందక బీటలు పడతాయి అక్కడ ఫోటోలు దిగి ఫోజులు ఇవ్వడం కాదు. దమ్ముంటే మీరు వెల్లిన తొండల గోపారం గ్రామం పోదాం రండి మేము కూడా వస్తాం ఆ ఊర్లో ఎన్ని ఎకరాలు మాగాణి వేశారు, ఎన్ని ఎకరాలు నెర్రెలు కొట్టింది అనేది లెక్కలతో తేలుద్దాం.. కట్టలేరు నదికి వెళ్దాం రండి నీళ్లు వచ్చాయా లేదో అక్కడ ఉన్న రైతులను అడుగుదాం. పచ్చకామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనపడుతుందంట నేను పనిచేసేది భట్టి విక్రమార్క నాకు ఇచ్చిన పదవికి న్యాయం చేయడం కోసం కానీ కొత్త పదవి వస్తది అనే దాని కోసం కాదు. ఒకవేళ అదే ఆలోచన ఉంటే మీకు లాగా నాలుగైదు పార్టీలు మారి ఉండేవాడిని. మీ ప్రెస్ మీట్ లో కూర్చున్న వారు ఒక్కరైనా రైతులు ఉన్నారా.? ఎవరు ఎన్ని పార్టీలు మారారో జనానికి తెలుసు. నేను పుట్టిన దగ్గర నుండి మా కుటుంబం కాంగ్రెస్ పార్టీలో 8సార్లు సర్పంచ్ గా ఒకసారి జడ్పిటిసిగా ఒకసారి నీటి సంఘం ప్రెసిడెంట్గా మూడుసార్లు సొసైటీ డైరెక్టర్గా, పోటీ చేస్తే 12సార్లు మా కుటుంబమే గెలిచింది. మా నాయకుడు ఎలా గెలిచాడో మాకు తెలుసు. మీ నాయకుడు ఎలా ఓడాడు మీకు తెలుసు మాకు ఎలక్షన్లకు ముందు సానుభూతి కోసం ఏడ్చుకుంటూ డ్రామాలు చేయడం చేతకాదు. మేము రైతు భరోసా తొమ్మిదిన్నర సంవత్సరాలు ఇచ్చామంటున్నారు ఎన్ని సంవత్సరాలు రైతులకు ఇచ్చారో మీ దగ్గర లెక్కలు కూడా లేవు. అబద్ధం మాట్లాడటం కరెక్ట్ కాదు అది తెలుసుకోండి ముందు. ఏ గవర్నమెంట్ లో ఉన్న ప్రభుత్వ పథకాలు వాళ్ల వాళ్ల అర్హతను బట్టి అందుతాయి ఇప్పుడు బిఆర్ఎస్ వాళ్ళకు రాష్ట్రంలో ఉచిత విద్యుత్ కింద ఎంత లబ్ధి పొందుతున్నారు. ఉచిత బస్సు కింద ఎంత లబ్ధి పొందుతున్నారు, బోనస్ డబ్బులు కింద ఎంతమంది లబ్ది పొందారు, రుణమాఫీ కింద ఎంతమంది లబ్ధి పొందుతున్నారు, 500 గ్యాస్ సిలిండర్ ఎంతమందికి లబ్ధి పొందుతున్నారు, 9సంవత్సరాలు ఎన్ఎస్పి కెనాల్ మీద కంప మండ కూడా నరకటం చేతకాని మీరా మిమ్మల్ని విమర్శించేది. రైతుల కోసం ఒక డ్యామ్ కూడా కట్టలేదు మీరా మాట్లాడేది అన్నారు...వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలి అన్నారు.ఈ సమావేశంలో మధిర మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంప వెంకటేశ్వర రెడ్డి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జహంగీర్ పట్టణ కాంగ్రెస్ నాయకులు బోల్లెద్దు రాజేంద్ర, నూరు మొహమ్మద్ ఓబుల లక్ష్మారెడ్డి షేక్ గౌసుద్దీన్ మొదలగువారు పాల్గొన్నారు.



## నాయకత్వంపై విశ్వాసంతో బీజేపీ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు చేరికలు

దుగ్గొంది మండల పార్టీ అధ్యక్షులు నేదురు రాజేందర్ ఆధ్వర్యంలో బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి గారి సమక్షంలో బంధంపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కొత్తూరి ప్రభాకర్, కొత్తూరి సురేష్,అల్లాపురం రవీందర్ భారతీయ జనతా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..నర్సంపేట నియోజకవర్గంలో సమర్థమైన నాయకత్వంపై విశ్వాసంతో బి ఆర్ఎస్ పార్టీకి మరియు కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో,నియోజకవర్గంలో ప్రత్యామ్నాయం ప్రజలు గ్రహించి బీజేపీ పార్టీలో చేరుతున్నారన్నారు. గతంలో ప్రభుత్వంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ఉన్న ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, మండల నాయకులు రాజేష్ , బీజేపీ నాయకులు జూలూరి మనీష్ గౌడ్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిసా విగ్నేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 ఏళ్ల పోరాట యోధుడు... బక్కని రవి మాదిగ

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోలు గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ తన సొంత గ్రామమైన కల్వకోలు గ్రామంలో పద్మశ్రీ గ్రహీత వర్గీకరణ సాధించిన వీరుడు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాది నాయకత్వంలో 30 ఏళ్లుగా ఎస్సీ వర్గీకరణ కోసం ధర్నాలు దీక్షలు



రోడ్ల దిగ్బంధం రాస్తరోకలు అనేక బహిరంగ సభలు ఇచ్చిన పిలుపుమేరకు ప్రతీ కార్యచరణ చేస్తూ అనేకమంది మాదిగ యువకిశోర్లు మాదిగ మహిళలు ప్రాణ త్యాగాల ద్వారా ప్రభుత్వాల మెడలు వంచి ఏబిసిడి వరికను సాధించుకోవడం జరిగింది ఈ సందర్భంగా తన సొంత గ్రామమైన కల్వకోలుగ్రామంలో తన బక్కని కుటుంబ సభ్యులు కుల పెద్దలు ఎమ్మార్పీఎస్ నాయకులు యువకులు అందరు కలిసి పూలమాలతో శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది కార్యక్రమంలో బక్కని రవీందర్ బక్కని అశోక్ బక్కని రాజు సిద్దులు అచ్చి సుమన్ శ్రీశైలం నాగేందర్ బన్నీ అరవింద్ చిన్న రమేష్ తదితరులు పాల్గొన్నారు

# జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి : ఇరుకల్ల వీరేశంప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం పురస్కరించుకొని జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి పురవీధుల గుండా అమర్ చంద్ కల్యాణమండపం వరకు క్షయ వ్యాధి నివారణ అవగాహనా ర్యాలీ ని నిర్వహించారు. తదనంతరం అమర్ చంద్ కల్యాణమండపం లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా . జి. అన్నాప్రసన్న కుమారి మాట్లాడుతూ,, జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం లో భాగంగా నిర్వహించిన నిక్షయ్ శివిర్ 100 రోజుల కార్యక్రమము ద్వారా హైరిస్క్ జనాభా 120345 మంది లక్ష్యం కాగా 132944 (110 శాతం) మందికి టి.బి. స్క్రీనింగ్ చేసి అందులో 14723 మందిని టి.బి. అనుమానితులను గుర్తించడం జరిగినది. అందులో 8,584 మందికి తెమడ పరీక్ష మరియు 13263 మందికి ఎక్స్ %-% రే పరీక్ష నిర్వహించగా తెమడ పరీక్ష ద్వారా 226 మందికి మరియు ఎక్స్ %-% రే ద్వారా 276 మందికి అనగా మొత్తం 502 మందిని క్షయ వ్యాధి సోకిన వారిగా గుర్తించడం జరిగినది. వీరందిరికి చికిత్స ప్రారంబించనైనది. వీరికి పౌష్టికాహారం కోసం న్యూట్రిషన్ కిట్స్ లను చిన్న తరహా పరిశ్రమల సంస్థ సౌజన్యంతో అభయ ఫౌండేషన్ వారి ద్వారా అందించడం జరిగినది . ఇట్టి న్యూట్రిషన్ కిట్స్ ను 6 నెలలు లేదా చికిత్స పూర్తి అయ్యే కాలానికి నెలకు సుమారు రూ.750/- విలువ చేసే న్యూట్రిషన్ కిట్ లను స్థానిక ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రతి నెల అందించడం జరుగుతుంది అని అన్నారు. ఈ నిక్షయ్ శివిర్ కార్యక్రమం విజయవంతం అగుటకు జిల్లా కలెక్టర్ సహకారం ఎంతో ఉన్నది అని, వారు ఎక్స్ రే మిషన్ ను కొని ఇచ్చారు అని అన్నారు. సరిఅయిన పౌష్టికాహారం తీసుకుంటూ మందులు సక్రమంగా వాడినచో ఈ వ్యాధి పూర్తిగా నయం అవుతుంది అని అన్నారు, ఈ వ్యాధి మందులతో పూర్తిగా నయం అవుతుందని ప్రజలు ఎటువంటి అపోహ పడకుండా ఈ వ్యాధి లక్షణాలు ఉన్నచో తెమడ లేదా ఎక్స్ రే పరీక్షలు చేయించుకొని క్షయ వ్యాధి సోకింది లేనిది నిర్ధారించుకొని మందులు వాడాలి అని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారు మందులు సక్రమంగా వాడవలెను , ఆల్కహాల్ , ధూమపానం అలవాటు ఉన్నచో మానుకోవాలి, ప్రోటీన్ ఉండే ఆహారం ఎక్కువగా తీసుకోవాలి. మరియు వారికిచ్చిన న్యూట్రిషన్ కిట్స్ లోని ప్రోటీన్ మరియు ఇతర సరకులను నెల మొత్తం వారికి మాత్రమే ఉపయోగించాలి.ఈ సందర్భంగా వివిధ అవగాహనా కార్యక్రమాలలో పాల్గొన్న టిబి ఛాంపియన్ వి . రామకృష్ణ ను సన్మానించారు ఈ కార్యక్రమం లో పద్మ పాణి స్వచ్చంద సంస్థ , వై ఆర్ జి స్వచ్చంద సంస్థ ల ప్రతినిధులు పాల్గొని వారి సేవలను వివరించారు. ఈ కార్యక్రమం లో ఉత్తమ ప్రతిభ కనపరచిన వైద్య సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించి అభినందించారు. మరియు 502 మంది క్షయ వ్యాధి గ్రస్తులు తప్పకుండా మందులు వాడేలా చూసే బాధ్యత మనందరిది అని ఉద్ఘాటించారు. ఈ మందులు రెండు వారాల వరకు వాడినచో ఇతరులకు ఈ వ్యాధిని వ్యాప్తి చెందించరు కానీ బ్యాక్టీరియా వారి శరీరంలో వుండును , కాబట్టి ఆరు నెలల వరకు మందులు వాడాలి అని అన్నారు . అదే విధంగా 2 నెలలకు, 4 నెలలకు మరియు 6 నెలలకు ఫాలోఅప్ కు రావాలి అంటే తెమడ పరీక్ష పాజిటివ్ వచ్చిన వారు మళ్ళీ తెమడ పరీక్ష, ఎక్స్ రే పరీక్ష పాజిటివ్ వచ్చిన వారు మళ్ళీ ఎక్స్ రే పరీక్ష చేయించుకోవాలి. అవసరం అయినచో మందులు మారుస్తారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో టి బి ప్రోగ్రామ్ అధికారి డా . కె . వి .సుధాకర్ రెడ్డి, ఇతర ప్రోగ్రామ్ అధికారులు డా . బి . రాములు , డా . వి . వాణి శ్రీ , డా . బి. కిరణ్ కుమార్ , వైద్యాధికారి డా, శ్రవణ్ కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు కె. రాజగోపాల్ , ఐ సి టి ఎస్ మరియు టి బి ప్రోగ్రాం సిబ్బంది , ఎ. ఎన్. ఎం. లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైంది..

# మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్):ఎంఎంటిఎస్ ట్రైన్ లో





అత్యాచార యత్నం నుండి తప్పించుకోవడానికి ట్రైన్ లో నుండి దూకిన బాధితురాలిని గాంధీ ఆస్పత్రిలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి పరామర్శించిన మాజీమంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.సబితా ఇంద్రా రెడ్డి, మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే టాకింగ్ పాయింట్స్.ఎంఎంటీఎస్ ట్రైన్ లో బాధితురాలపై అత్యాచారం యత్నం జరిగింది రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువైంది.మహిళ కోచ్ లోకి నిందితుడు ప్రవేశించి అత్యాచారం యత్నం చేశాడు ఆగంతుకుడు నుండి తప్పించుకునేందుకు బాధితురాలు ట్రైన్ నుండి కిందకు దూకింది అమ్మాయికి గాయాలు పాలై చికిత్స జరుగుతుందిబస్సులో , ట్రైన్స్ లో కూడా మహిళలు భద్రత కరువైంది మహిళలు పై అత్యాచారం కేసులు, క్రైమ్ రేట్ 22 శాతం పెరిగినట్లు నివేదికలు చెపుతున్నాయి మహిళల భద్రత పై రాష్ట్ర పోలీసులు చర్యలు తీసుకోవాలి బాధితురాలను ప్రభుత్వం ఆదుకోవాలి రాష్ట్రంలో షీ టీమ్స్ ఏమి చేస్తున్నాయి..కమాండ్ కంట్రోల్ సెంటర్ ను రాజకీయ వేదిక చేశారు..కమాండ్ కంట్రోల్ సెంటర్ పోలీసులకు వదిలేయాలి లక్ష కెమెరాలు కమాండ్ కంట్రోల్ నుండి పర్యవేక్షణ చేయవచ్చు కానీ సెక్రటేరియట్ లో జరగాల్సిన కార్యకలాపాలు కమాండ్ కంట్రోల్ లో చేస్తున్నారుకమాండ్ కంట్రోల్ ను పోలీసులకు కి అప్పగించి, శాంతి భద్రతలు కాపాడాలని డిమాండ్ చేస్తున్నాం

# ఆవిష్కర్త అవార్డు పొందిన

# రైతుకు ప్రత్యేక అభినందనలు...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంఆవిష్కర్తగా జాతీయస్థాయి సంస్థ నుంచి అవార్డు పొందిన రైతు మల్లారెడ్డి ను అదనపు కలెక్టర్ డి.వేణు అభినందించారు, సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో రైతు ఆవిష్కరిత ఎర్రం మల్లారెడ్డిని కలిశారు. పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన ఎర్రం మల్లారెడ్డి డ్రం సీడర్ పద్ధతితో విత్తనాలు జల్లడం, ఇతర ఆధునిక పద్ధతులను పాటించి అత్యధికంగా వారి దిగుబడులు సాధించిన నేపథ్యంలో న్యూఢిల్లీకి చెందిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చర్ రీసెర్చ్ సంస్థ ఇన్నోవేటర్ ఫార్మర్ గా ఎంపిక చేసి అవార్డు అందించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంబంధిత రైతును అభినందించి, ఆధునిక పద్ధతులను ఇతర రైతుల కూడా పాటించి అధిక దిగబడులు సాధించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, సంబంధిత రైతు, తదితరులు పాల్గొన్నారు.






# నూతనఎస్ఈనికలిసిన

# ఐ.ఎన్.టి.యు.సి.నాయకులు...

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.

తెలంగాణరాష్ట్రఎలక్ట్రిసిటీఎంప్లాయిస్,యూనియన్ 327 అనుబంధ సంఘమైన ఇండియన్ నేషనల్,ట్రేడ్,యూనియన్,కాంగ్రెస్,సంఘంనాయకులు,జిల్లాకునూతనంగా నియమితులైనశ్రీనివాస్,రెడ్డినిమర్యాదపూర్వకంగాకలిసి,శాలువాతోసత్కరించిపూలబొకేలుఅందజేయడంజరిగింది. ఈసందర్భంగాఎస్ఇశ్రీనివాసరెడ్డిమాట్లాడుతూ,ఎలక్ట్రిసిటీసంస్థకోసంకష్టపడిపనిచేయాలనివినియోగదారులకునాణ్యమైనకరెంటుఅందిస్తూ,వారికిసక్రమమైనసేవలుఅందించాలనిమనజోగులాంబ,గద్వాలజిల్లాకుమంచిపేరుతీసుకురావాలని,సంస్థమనుగడకుఉద్యోగస్తులందరూకష్టపడాలని ఎస్ ఇ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలోఅశోక్, సలీం,భాస్కర్, దేవేంద్ర, ఉదయ్ కిరణ్,మురళి, సురేష్,రాజశేఖర్,కృష్ణ, నగేష్,వెంకటేష్,నవాజ్, పరశురాముడుతదితరులుపాల్గొన్నారు.




# 'ఆశ లముదందాస్తు అరెస్ట్

చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం బాగ్నం.

రామారెడ్డి మండలము లో ఉదయం నుండే ఇళ్లలోకి పోలీసులు వచ్చి ఆశలను అరెస్ట్.

కామారెడ్డి /రామారెడ్డి. ప్రజాగొంతుక ప్రతినిధి. కరుణాకర్. కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలంలో ఆశలను హైదరాబాద్ వెళ్లకుండా ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది "తమ డిమాండ్ల సాధన కోసం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. సోమవారం ఉదయమే కొత్త బస్టాండు వద్దకు పోలీసులు చేరుకున్నారు. హైదరాబాద్ బయలుదేరేందుకు వచ్చిన ఆశా కార్యకర్తలను అదుపులోకి తీసుకుని స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా ఆశా కార్యకర్తలు మాట్లాడుతూ.. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. శాంతియుతంగా అసెంబ్లీ ముట్టడికి వెళ్తుంటే అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ప్రభుత్వం తక్షణమే తమకు వేతనాలు పెంచి, తమ ఉద్యోగాలను పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేశారు.

# ఆంగ్ల పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరు...

– జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం జిల్లాలో నేడు జరిగిన ఆంగ్ల పరీక్షకు 99.9% మంది విద్యార్థులు హాజరయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంగ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని, ఎక్కడ ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కేసులు బుక్ కాలేదని అన్నారు. 3 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 18 సెంటర్లను, జిల్లా లెవెల్ అబ్జర్వర్ 5 పరీక్ష కేంద్రాలు, అసిస్టెంట్ కమిషనర్ పరీక్షల విభాగం 2 సెంటర్లను, జిల్లా విద్యాశాఖ అధికారి 4 పరీక్షా కేంద్రాలను సందర్శించారని తెలిపారు. ఆంగ్ల పరీక్షకు 7384 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 7377 మంది విద్యార్థులు హాజరయ్యారని, మొత్తం 99.9% హాజరు శాతం ఉందని, పరీక్షలు సజావుగా జరిగాయని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.




ఇశ్రాయిల్ హంతకులను కఠినంగా శిక్షించాలి: కెవిఎల్ఆర్

కాంగ్రెస్ పార్టీకి.. న్యాయవాద వృత్తికి తీరని లోటు

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరిశ్రీకాంత్): కాంగ్రెస్ సీనియర్ నాయకులు, న్యాయవాది ఇశ్రాయిల్ ను అతికిరాతకంగా హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆయన మృతికి కేవిఎల్ఆర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉదయం వాకింగ్ కు వెళ్తున్న సమయంలో దుండగులు కత్తితో దాడి చేసి చంపటం దారుణమన్నారు. ఇశ్రాయిల్ పై దాడి చేసి హత్య చేసిన నిందితులను వారి వెనుక ఉన్న వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. పార్టీ సీనియర్ నాయకులు హత్యకు గురికావటం కాంగ్రెస్ కు తీరని లోటని కేవిఎల్ఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని కోరారు. ఇశ్రాయిల్ కుటుంబానికి ఎల్లవేళ్లలా అండగా ఉంటానని కిచ్చెన్న హామీ ఇచ్చారు.

# అవగాహనతోనే వ్యాధి నయం

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు/ ఇరుగురాల ప్రశాంత్

ఎలిగేడు మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 వరల్డ్ టీబి డే పురస్కరించుకొని గ్రామంలో క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తూ. వారానికి పైగా దగ్గు తగ్గకపోవడం వల్ల టీబి వ్యాధి కావచ్చు సకాలంలో చికిత్స తీసుకొని క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి న్యాయమవుతుందని. నిర్లక్ష్యం చేస్తే మీ ప్రాణాలకే ప్రమాదం అంతేకాకుండా పక్కనున్న వాళ్లకు ఈ వ్యాధి అంటుకుంటుంది ఈ వ్యాధిపై అవగాహన ఉంటే టీబిని జయించవచ్చు అని, మండల వైద్యాధికారి డాక్టర్ నిష్ప్ర క్రిస్టిన తెలిపారు. వారి వెంట డాక్టర్ సింధూర, ఎమ్మెల్ హెచ్ పి వినయ్, స్వప్న, సూపర్వైజర్ లక్ష్మణ్, ఉన్నారు.



# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఓదెల మండలం గుంపల గ్రామానికి చెందిన ఎం.గట్టయ్య సర్వే నెంబర్ 53/2 లో 8 గుంటలు, సర్వే నెంబర్ 58 సి లో 34 గుంటలు, సర్వే నెంబర్ 58సి/2 లో 6.5 గుంటల భూమి తన తండ్రి నుంచి తన వాటాగా సంక్రమించిందని, ఈ భూమికి తన పేరు మీద పట్టా చేయించి పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెల తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అన్నారు. మంథని మండలం లక్కారం గ్రామానికి చెందిన పి.విజయ లక్ష్మి, సి.హెచ్. నాగమణి శుక్రవారం పేట గ్రామ శివారులో ఎకరం మండల భూమి ఉందని , ఆ భూమి జాతీయ రహదారి క్రింద పోతుందని, తమకు పరిహారం రెండవ కిస్తే రాలేదని, పరిహారం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ డివిజన్ అధికారి మంథని కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు, గోదావరిఖని ప్రాంతానికి చెందిన శేషగిరిరావు తనకు రేషన్ కార్డు క్రింద ఆరు కిలోల బియ్యం వస్తున్నాయని, తనకు అంత్యోదయ కార్డు మార్చగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం నగరం విద్యుత్ నగర్ ప్రాంతానికి చెందిన రుక్సానా ఇందిరమ్మ ఇండ్ల కింద తాను దరఖాస్తు చేసుకున్నానని తన పేరు జాబితాలో రాలేదని తనకు ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మునిసిపల్ కమిషనర్ కు రాస్తూ విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు

లంకల దీపక్ రెడ్డి కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినరు– బానోత్ జ్యోతి నాయక్ ,బిజెపి రాష్ట్ర గిరిజన మోర్చ మహిళా కన్వీనర్



(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి )షేక్ షాకీర్: హైదరాబాద్ మార్చి :24భారతీయ జనతా పార్టీ, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎమ్మెల్యేగా పోటీ చేసిన లంకల దీపక్ రెడ్డి అన్న , ప్రజా సేవలో ప్రజానాయకుడు, ఎవరు పిలిచినా పలుకరింపుతో చిరునవ్వు, భరోసానిస్తూ నేనున్నాను అని కుల, మత బేధాలకు అతీతంగా అందరికీ కలుపుకొని పోయే నాయకుడు, అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ బడుగు బలహీన వర్గాలకు ముందుకు తీసుకువెళ్లే మా దీపక్ అన్న కి మనస్ఫూర్తిగా హృదయపూర్వకంగా జన్మదిన శుభాకాంక్షలు

# పదేళ్లు కఠిన కారాగార శిక్ష

భువనగిరి మార్చ్ 24 (ప్రజా గొంతుక ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లాలోని వలిగొండ స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నిర్లక్ష్యంగా ట్రాక్టర్ నడిపి పదిహేను మంది వ్యవసాయ కార్మికుల ప్రాణాలు పోవడానికి కారణమైన నిందితులకు పదేళ్ల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా విధింపువలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సరైన డ్రైవింగ్ లైసెన్స్ లేకపోయినా పంటలను మరియు వ్యవసాయ సామాగ్రిని మాత్రమే తరలించడానికి ఉపయోగించవలసిన ట్రాక్టర్ను చట్టవిరుద్ధంగా వ్యవసాయ కార్మికులను తరలించడానికి ఉపయోగించడమే కాకుండా నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా ట్రాక్టర్ను నడపడం మూలంగా జరిగిన ప్రమాదంలో, మూసి నది కాలవ నీటిలో మునిగి 15 మంది కార్మికుల ప్రాణాలు పోవడమే కాక 17 మంది క్షతగాత్రులు కావడానికి కారణమైన సంఘటన %జఊ.దీ% 95/2018 కేసులో నిందితులు %ూ%1) ఆలూరు వెంకటనారాయణ %ం/ీ% వెంకటేశ్వర్రావు, వయస్సు: 51 సంవత్సరాలు, కులం: చౌదరి, వృత్తి:అగ్రికల్చర్ %=/ీ% లక్ష్మీపురం (%ఒ%) సత్తెనపల్లి (%వీ%) గుంటూరు జిల్లా %ూ%2) దూళిపాళ్ల నాగేశ్వరరావు, %ం/ీ% వీరయ్య, వయస్సు: 41 సంవత్సరాలు, కులం: చౌదరి, వృత్తి:అగ్రికల్చర్, రవిపాలెం పెద్దనందిపాడు,(ఎం) గుంటూరు జిల్లా వాసులను నల్గొండలోని గౌరవ %జ ా% కోర్టు దోషులుగా నిర్ధారించింది. వలిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఈ కేసులో %ఖ/ా 304(××), 325,324,109 ఖా, ఙ ా%ఎ 3(2)(ఙ), 3(1)(ఎ%) ఆఫ్ ఎస్సీ ఎస్టీ చట్టం మరియు వలిగొండ స్టేషన్ %జ ఛీ% 192/2018, ప్రకారం నల్గొండలోని %జ ా% కోర్టు న్యాయమూర్తి సోమవారం 24/03/2024న నిందితులను దోషులుగా నిర్ధారించారు. ఈ కేసులో నిందితులు %ూ%1 కు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష మరియు జరిమానా రూ. 5,000/-%ూ%2 కు జరిమానా రూ. 5,000 /-, %ఖ/ా% 181 ఆఫ్ మోటారు వాహనాల చట్టం ప్రకారం విధించడం జరిగింది. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆర్. అఖిల వాదనలు వినిపించారు.




## మండల కేంద్రంలో ప్రజావాణి కార్యక్రమం

ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికైన ప్రజావాణి కార్యక్రమం

ప్రజాగొంతుక,చౌటుప్పల్:సోమవారం రోజున ఉదయం పదిన్నర గంటలకు మండల కార్యాలయము లో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధికారులు పాల్గొని దరఖాస్తులు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై తమ సమస్యలను అధికారులకు వివరించాలని అన్నారు. పౌరులు తమ ఫిర్యాదులను నమోదు చేయడానికి మరియు పర్యవేక్షించడానికి,సకాలంలో పరిష్కారాన్ని నిర్ధారించడానికి మరియు ప్రభుత్వ సేవలపై నమ్మకాన్ని పెంపొందించడానికి ఒక సజావుగా, సమర్థవంతంగా మరియు పారదర్శకంగా ఉండే యంత్రాంగాన్ని ప్రజా వాణి కార్యక్రమం అందిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ప్రభులు,మండల వ్యవసాయ అధికారి పరిమళ ఇతర అధికారులు పాల్గొనడం జరిగింది.

## సీఎం రేవంత్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన.. ఎమ్మెల్యే విజయ రమణారావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంనియోజకవర్గంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, వడగండ్ల వాన కారణంగా పంట నష్టపోయిన రైతులకు తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు, సోమవారం అసెంబ్లీలోని సీఎం ఛాంబర్లో రేవంత్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గంలోని రెండు మండలాల్లో 11 గ్రామాలకు చెందిన 1035 మంది రైతులకు 1523 ఎకరాల్లో వరి పంట, ఆరు మండలాల్లోని 28 గ్రామాలకు చెందిన 828 మంది రైతులకు 1084 ఎకరాల్లో మొక్కజొన్న పంట,ఒక మండలంలోని గ్రామంలో 30 మంది రైతులకు చెందిన 20 ఎకరాల్లో కూరగాయల పంటలు దెబ్బతిన్నాయని సీఎంకు వివరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 1896 మంది రైతులకు చెందిన 2627 ఎకరాల్లో పంట నష్టం జరిగిందని,వ్యవసాయ అధికారులతో సర్వే చేయించి ప్రాథమిక అంచనా రూపొందించామని తెలిపారు. తాను స్వయంగా పంట పొలాలను పరిశీలించి అధికారులతో సమీక్షించానని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. పంట నష్టపోయిన రైతులకు భరోసా ఇవ్వాలని,తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని,అవసరమైన నిధులు విడుదల చేయాలని కోరారు. రైతులను ఆదుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని,నష్టపరిహారం త్వరలోనే అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే విజయ రమణారావు తెలిపారు.

# మహేశ్వరం లో 11 ఏళ్ల బాలిక కాజల్అదృశ్యం.



ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం,దేవేందర్ నగర్ కాలనీకి చెందిన 11 ఏళ్ల బాలిక కాజల్ (తండ్రి పేరు:పప్పు యాదవ్) తేది 22.03.2025 మధ్యాహ్నం 12:30 గంటల సమయంలో ఇంటి నుండి ఆడుకోవడానికి బయటికి వెళ్లి తిరిగి రాలేదు. కాజల్ వివరాలు:వయస్సు: 11 సంవత్సరాలు,విద్యార్థిని (3వ తరగతి),ఎత్తు: 4.5 ఫీట్స్,భాషలు: తెలుగు, హిందీ మాట్లాడగలదు. తప్పిపోయిన సమయంలో దుస్తులు:స్కూల్ యూనిఫాం ధరించి ఉంది. ఆచూకీ తెలిసినవారు పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్, రాచకొండ పోలీసులకు లేదా కింది నెంబర్లకు సమాచారం అందించగలరు. 8712662367, 8712662397,8712662681. కాజల్ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులు ఆందోళనలో ఉన్నారు

## త్రాగు నీటి సమస్యకు హెల్ప్ లైన్ నెంబర్. జిల్లా. కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.




కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్. గ్రామీణ, పట్టణ ప్రాంతంలో త్రాగు నీటి సమస్య ఉంటే వెంటనే కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన త్రాగునీటి మానిటరింగ్ సెల్ కు ఫోన్ చేసి సమస్య వివరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో త్రాగునీటి సమస్య తలెత్తినపుడు కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన మానిటరింగ్ సెల్ నెంబర్ 9908712421 కు కాల్ చేసి తెలియజేయవచ్చునని తెలిపారు. ఈ మానిటరింగ్ సెల్ ప్రతీ రోజు ఉదయం గం.10–30 నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని, అట్టి సెల్ ద్వారా త్రాగు నీటి సమస్యను పరిష్కరించుకోవచ్చుని తెలిపారు. సమస్యకు సంబంధించిన వివరాలను నమోదు చేసుకొని సంబంధిత పంచాయతీ, మిషన్ భగీరథ అధికారులకు,సిబ్బందికి తెలియపరచి సమస్యను పరిష్కరించబడుతుందని పేర్కొన్నారు. అట్టి సెల్ ను కలెక్టర్ సోమవారం సాయంత్రం పరిశీలించి తగు ఆదేశాలు జారీచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా..

# ఇంజనీర్ కె మాధవ రావు



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంవినియోగదారునికి అత్యుత్తమ సేవలు అందించడానికి సాంకేతికతను అందిపుచ్చుకుని అందుకు అనుగుణంగా మరింత మెరుగైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని పెద్దపల్లి సర్కిల్ సూపెరింటెండింగ్ ఇంజనీర్ కె మాధవ రావు తెలిపారు .ప్రతి ఒక్క పనిలో అధునాతన సాంకేతిక పద్ధతులు అవలంభిస్తున్నామని అన్నారు, విద్యుత్ సరఫరా లో మరింత నాణ్యతను మెరుగుపరచడానికి, వినియోగదారుల సంతృప్తిని పెంచడంలో భాగంగా సైది (సిస్టం అవేరేజ్ ఇంటీరప్షన్ దూరషన్ ఇండెక్స్) అనగా వినియోగదారులకు ఎదురయ్యే సగటు అంతరాయ వ్యవధి , సైఫీ (సిస్టం అవేరేజ్ ఇంటీరప్షన్ (ఫ్రెక్వ్యెన్సీ ఇండెక్స్) (సైది) అనగా సగటు అంతరాయల సంఖ్య ని విద్యుత్ అంతరాయాలకు కొలమానంగా తీర్చిద్దిదడం జరిగిందని తెలిపారు. సగటు వినియోగదారునికి కలిగే అంతరాయం, సగటున వినియోగదారునికి ఎన్ని సార్లు జరిగిన అంతరాయం పై రియల్ టైం డాటా ను క్రోడీకరించి వాస్తవ గణాంకాల ఆధారంగా విశదీకరించి అంతరాయాలు జరగకుండా సత్వర చర్యలు తీసుకొని విద్యుత్ అంతరాయాలు కనిష్ట స్థాయికి తీసుకొచ్చామన్నారు .సైది , సైఫీ వలన ఉపయోగాలు: సైది , సైఫీ గణాంకాల ద్వారా తరచుగా విద్యుత్ అంతరాయాలు జరిగే ఫీడర్ల పై దృష్టి సారించి మరల జరగకుండా తగిన చర్యలు తీసుకోవడం. తద్వారా వినియోగదారులకు అంతరాయాలు తగ్గడం వేగంగా స్పందించటం: విద్యుత్ అంతరాయం వచ్చినప్పుడు తక్కువ సమయంలో గుర్తించి త్వరగా మరమ్మతులు చేపట్టడం ఫాల్ట్ డిటెక్షన్, రియల్-టైమ్ మానిటరింగ్ ఎల్లపుడు చేయడం వలన విద్యుత్ అంతరాయాలను వేగంగా గుర్తించి పరిష్కరించడంలో దోహదపడుతుంది. విద్యుత్ అంతరాయాలు పైన కూలంకుషంగా విశ్లేషించడం వలన అంతరాయాలు జరగకుండా భవిషత్తులో వినియోగదారులకు నాణ్యమైన సరఫరా అందించడానికి ముందుండవచ్చు . వినియోగదారులకు నిరంతర , విశ్వసనీయ విద్యుత్ సరఫరా అందించడానికి కట్టుబడి ఉన్నామని, విద్యుత్ అంతరాయాలను తగ్గించి, వినియోగదారులకు మరింత సేవలు మెరుగుపరిచే దిశగా ముందుకు వెళు తున్నామని ఎస్ఈ స్పష్టం చేశారు .



## ఎమ్మెల్యే సుధీర్ పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ

# కేసు నమోదు చేయాలి

- ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్ నాయక్

- కామారెడ్డి.ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతినిధి. కామారెడ్డిఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆదివాసి కార్పొరేటర్ అయిన సుజాత ను అవమానం చేసే పద్ధతిలో మాట్లాడి సుజాతను అవమానపరిచినందుకు ఎమ్మెల్యే సుధీర్ మాట్లాడినందుకు వారి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి చైర్మన్ రాణా ప్రతాప్ రాథోడ్ నాయక్, లంబాడా హక్కుల పోరాట సమితి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నునావత్ గణేష్ నాయక్ లు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ చట్టపరంగా , రాజ్యాంగబద్ధంగా, సుధీర్ రెడ్డి చేసిన తప్పులకు వ్యతిరేకంగా అన్ని రకాలుగా కొట్లాడుతామని సుజాత కుటుంబానికి అండగా నిలబడతామన్నారు. ఒకవైపు రాజ్యాంగపరంగా కొట్లాడుతూనే రెండోవైపు సుధీర్ రెడ్డిని రాజకీయ సమాధి చేస్తామని స్పష్టం చేశారు. సుధీర్ రెడ్డి లాంటి వ్యక్తి రాజకీయాలకు పనికిరాడన్నారు. కుల అహంభావంతో, స్త్రీల పట్ల చులకన భావంతో, మగ దురహంకారంతో వ్యవహరిస్తున్నటువంటి వ్యక్తి చట్టసభల్లో ఉండడానికి అర్హుడు కాదని , వెంటనే అతన్ని చట్టసభలను తొలగించాలని , సుధీర్ రెడ్డి కి ఏ మాత్రం నైతిక విలువలు ఉన్న వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని, రాజ్యాంగ మీద ఆయన చేసిన ప్రమాణానికి ఆయన కట్టుబడి లేదని తెలియజేశారు. ఎల్బీనగర్ ప్రజలు, రాష్ట్ర గిరిజనులు ఈ సంఘటన పట్ల స్పందించి సుజాత కుటుంబానికి ఆదివాసీ గిరిజన బంజారా లంబాడా సంఘంలు సుజాత కుటుంబానికి పూర్తిగా అండగా ఉంటామని తెలియజేశారు. గిరిజన బంజారా జాతి సుజాత కుటుంబానికి అన్నివేళలా అందుబాటులో ఉండి అండగా నిలబడతామన్నారు.త్వరలోనే జాతీయ ఎస్టీ కమిషన్ కు ఢిల్లీకి వెళ్లి కలుస్తామని అన్ని రాజ్యాంగబద్ధ సంస్థల్లో సుధీర్ రెడ్డికి వ్యతిరేకంగా కంప్లీట్ చేసి న్యాయాన్ని పొందుతామని ఆదివాసీ లంబాడా బంజారా గిరిజన నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆదివాసీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ నాయక్, బానోత్ గణేష్ నాయక్, బద్రి నాయక్, లాలూ నాయక్, సతీష్ నాయక్, మాన్య నాయక్, గిరిజన కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 24:హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని వాకర్స్ అసోసియేషన్ నూతన కమిటీని మండల కేంద్రంలో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా పరకాల రఘు ఉపాధ్యక్షుడిగా పరికి రమేష్, ప్రధాన కార్యదర్శిగా ఆరికిల్ల దేవయ్య, కోశాధికారిగా గూడెపు వేమేందర్, కార్యదర్శులుగా బాసాని శ్రీహరి, సారంగపాణి, బాసాని సాంబమూర్తి, కుక్కల రమేష్, సభ్యులుగా శ్రీనాథ్, గూడెపు హరికృష్ణ, కుమారస్వామి ఎన్నికయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పరకాల రఘును సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే వాకింగ్‌ను నిత్య జీవితంలో ఒక భాగం చేసుకోవాలన్నారు. చాలామంది చిన్న వయస్సులోనే బీపీ, షుగర్ బారిన పడుతున్నారని, ప్రతిరోజూ ఉదయం వాకింగ్ తప్పనిసరిగా చేయాలని సూచించారు.

## కాల్వ శ్రీరాంపూర్ లో లైసెన్స్ లేకుండా

# నడుపుతున్న పెట్రోల్ బంక్ సీజ్...

### - పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశంలైసెన్స్ లేకుండా నడుపుతున్న పెట్రోల్ బంక్ ను సీజ్ చేస్తున్నట్లు జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ తెలిపారు. సోమవారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్ కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని భార్గవి సర్వీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించి లైసెన్సు లేని కారణంగా సీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్ మాట్లాడుతూ, తనిఖీలలో భార్గవి సర్వీస్ స్టేషన్ (యజమాని వి.రమేష్ ) ఫారం బీ లైసెన్స్ లేకుండానే వ్యాపారం చేస్తున్నట్లు గమనించి సీజ్ చేశామని అన్నారు. పెట్రోల్ బంక్ లో 20 లక్షల 37 వేల 248 రూపాయల విలువ గల ఉన్న 9992 లీటర్ల పెట్రోల్, 10,022 లీటర్ల డీజిల్ లను కూడా సీజ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ తనిఖీలలో డిప్యూటీ తహసిల్దారులు సంతోష్ సింగ్ ఠాగూర్, రవీందర్,సంబంధిత అధికారులు, తదితరులు జిల్లా పౌర సరఫరాల అధికారి వెంట ఉన్నారు.



## జిల్లాలో అక్రమ మొరం తవ్వకాలు

# జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కామారెడ్డి ప్రజాగొంతుక. ప్రతినిధి. కరుణాకర్.కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా మనం తవ్వకాలు జరుపుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఎం కామారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ ( రెవెన్యూ ) విక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వెంకట్ గౌడ్ , కొత్త నరసింహులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లాలో అక్రమ మొరంతవ్వకాల జోరుగా కొనసాగుతున్నాయని సంబంధిత అధికారులు వ్యాపారులతో కలిసిపోయారని విమర్శించారు. స్పందించిన జిల్లా జైంట్ కలెక్టర్ వెంటనే ఆర్డివోలకు ఆదేశాలిస్తూ జిల్లాలో మొరం తవ్వకాలు ఎక్కడెక్కడ జరుగుతున్న తెలుసుకొని వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కామారెడ్డి జిల్లాలో భూగర్భ జలాల అడుగంటి పోయాయని, అనుమతులు లేకుండా మొరం తవ్వకాలు చేస్తూ వ్యాపారాలు నడుపుతున్న వారి పై క్రిమినల్ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలన్నారు. ప్రధానంగా బిక్నూరు, మాచారెడ్డి, రాజంపేట, బాన్సువాడ, .ఎల్లారెడ్డి, దోమకొండ, మండలాల్లో కళ్ళు ముందు తిరుగుతున్నప్పటికీ చూసి చూడనట్టు అధికారులు ఉంటున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## ప్రమాదపు అంచుల్లో ఉన్న బయ్యారం రోడ్డు




ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావుమధిర నియోజకవర్గం కేంద్రానికి అతి దగ్గరలో ఉన్న మోటమర్రి బయ్యారం రోడ్డు అత్యంత ప్రమాదకరంగా ఉంది ప్రమాదం జరిగితేనే పట్టించుకుంటారా...? అంటున్న ప్రజలు ఎడతెరిపి లేకుండా రైల్వే లారీలు పెద్ద పెద్ద ట్రక్కులను నడుపుతున్న కూడా పట్టించుకునే నాధుడే లేదు అంటున్న బాటసారులు ఈ రోడ్డు కూలితే మోటమర్రి మరియు బయ్యారం ప్రజలకు ఇబ్బంది కలుగుతాయి అంటున్న ఆ రెండు గ్రామాల ప్రజలు వరద తాకిడికి గురై కూలిపోవడానికి సిద్ధంగా ఉన్న మోటమర్రి టు బయ్యారం రోడ్డు నిత్యం రైల్వే లారీలు మోటమర్రి టు మడిపల్లి మీదుగా వెళుతుంటాయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కావున అధికారులు చర్య తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే మధిర నుండి రాయపట్నం మధ్యలో బార్ షాప్ దగ్గర బార్ షాప్ నుండి రోడ్డు మీదకు వాహనములు స్పీడ్ గా వస్తున్నాయి కావున అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయి అక్కడ రేడియం స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు

## "సేవారత్న"అవార్డు అందుకున్న భీష్మాచారి



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల వీరేశంగత కొన్ని సంవత్సరాలుగా అవయవ శరీర నేత్రదానాలతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజహితం కోరి పాటుపడుతున్న ఓదెల నివాసి డాక్టర్ మేరుగు భీష్మాచారికి సామాజిక సేవా రంగం లో""సేవారత్న"అవార్డు ప్రధానం చేశారు హైదరాబాద్ కు చెందిన "సర్వేజనా సుఖినోభవంతు స్వచ్ఛంద సంస్థ "అధ్యక్షులు కార్యవర్గం.ఈ అవార్డును ఉగాది జాతీయ పురస్కారాలలో భాగంగా ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లోని సుందరయ్య కళానిలయం మెయిన్ హాలులో సాయంత్రం జస్టిస్ డాక్టర్ జి చంద్రయ్య హైకోర్టు రిటైర్డ్ మరియు చైర్ పర్సన్ ( రి)మానవ హక్కుల కమిషన్ హైదరాబాద్ .విశిష్ట అతిథి జి మహేంద్ర కుమార్ రెడ్డి సమాధ్యక్షులు మందడి కృష్ణారెడ్డి, దైవజ్ఞ శర్మ చేతులమీదుగా అవార్డు ఇవ్వడం జరిగిన.అవార్డు గ్రహీత డాక్టర్ భీష్మాచారి కార్యక్రమంలో పాల్గొన్న బైరి వినోద్ భీమనపల్లి పృథ్వీరాజ్ .మేర్గు దేవకి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు , ప్రతినిధులు చంద్రమౌళి, ఓదెల టీం సభ్యులు మండల అధ్యక్షులు కొండ్ర వేణు క్యాతం మల్లేశం మెరుగు సారంగం ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు క్యాతం వెంకటేశ్వర్లు అల్లం సతీష్ జి.నవీన్ బి.సంతోష్.మరియు ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ తదితరులు అభినందించారు.

## ఎలిగేడు పరీక్ష కేంద్రాన్ని

# సందర్శించిన స్టేట్ అబ్జర్వర్

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడుఎలిగేడు జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని సోమవారం స్టేట్ అబ్జర్వర్ వరంగల్ ఆర్జేడి సత్యనారాయణ రెడ్డి సందర్శించి పరీక్షల నిర్వహణపై అడిగి తెలుసుకున్నారు పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చూడాలన్నారు విద్యార్థుల హాజర్ శాతంపై చీఫ్ సూపర్డెంట్ రమేష్ ను అడిగి తెలుసుకున్నారు



## సిపిఐ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

### జాతీయ కౌన్సిల్ సభ్యులు, మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి

### సిపిఐ ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు ఘన సన్మానం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సిపిఐ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని జాతీయ కౌన్సిల్ సభ్యులు మాజీ శాసనసభ్యులు పల్లా వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో జెకె ఫంక్షన్ హాల్ లో సోమవారం పట్టణ, మండల కౌన్సిల్ సమావేశం సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీ నెల్లి కంటి సత్యం నుఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎన్నికల పొత్తులో భాగంగా కాంగ్రెస్ పార్టీ నల్లగొండ జిల్లా మునుగోడు ప్రాంతానికి చెందిన సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు నెల్లికంటి సత్యం ను ఎంపిక చేయడం హర్షణీయమని తెలిపారు. ఎమ్మెల్సీ ఉండడం వలన ఉమ్మడి జిల్లాకు న్యాయం జరుగుతుందని, ఈ పదవి సమస్యల పరిష్కారానికి దోహదపడుతుందని అన్నారు. ప్రజాసంఘాలు బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తంచేశారు. త్వరలో సెప్టెంబర్ లో సిపిఐ పార్టీ జాతీయ మహాసభలు ఆగస్టులో, రాష్ట్ర మహాసభలు జూన్ లో జిల్లా మహాసభలు, ఏప్రిల్ శాఖ మహాసభలు, మే నెలలో మండల మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ గెలిపించుకోల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, గన్నా చంద్రశేఖర్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఉస్తెల సృజన, సిపిఐ సీనియర్ నాయకులు దొడ్డా నారాయణరావు , రాష్ట్ర నాయకులు కెవిఎల్ , అనంతుల మల్లేశ్వరి, యల్లవుల రాములు, ధూళిపాల ధనంజయ నాయుడు, ఉస్తెల నారాయణరెడ్డి ఎల్లంల యాదగిరి, మండవ వెంకటేశ్వర్లు, కంబాల శీను, పోకల వెంకటేశ్వర్లు, బద్దం కృష్ణారెడ్డి, దేవరం మల్లేశ్వరి, బత్తినని హనుమంతరావు, గుండు వెంకటేశ్వర్లు, బూర వెంకటేశ్వర్లు ,బొమ్మగాని శ్రీనివాస్, చామల అశోక్ కుమార్ , నిమ్మల ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.



## అధికారికంగా గుర్తింపు

# కల్పించేలా శిక్షణ అందించాలి

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్ వైద్యులకు అనుబంధంగా వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎంతో ముఖ్యమని అధికారికంగా ప్రభుత్వం శిక్షణ అందించాలని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాయికల్ మండల గ్రామీణ వైద్యుల నూతన కార్యవర్గానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ వైద్యులకు శిక్షణ అందించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.మెరుగైన వైద్య సేవల కోసం పల్లెల్లో రోగులకు అవగాహన కల్పిస్తూ గ్రామీణ వైద్యులు దిశా నిర్దేశం చేయడంతో సకాలంలో వైద్య సేవలు అందుతున్నాయి అన్నారు.కోవిడ్ సమయంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో గ్రామీణ వైద్యుల సేవలు వెలకట్టలేవని వారి త్యాగాలకు గుర్తింపుగా ఆర్ఎంపి పి.ఎం.పి లకు ఆటకం కలగకుండా ప్రభుత్వం పునరాలోచన చేసి శిక్షణ అందించి సర్టిఫికెట్ అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్,నాయకులు కొయ్యేడి మహిపాల్, బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,ఏద్దండి దివాకర్,తలారి రాజేష్,పొన్నం శ్రీకాంత్,షాకీర్, ఆంజనేయులు,మురళి,రాజేష్,గుమ్మడి సంతోష్,అశోక్,ఆర్.ఎం.పి పిఎంపీల మండల అధ్యక్షులుగా చెలిమెల మల్లేష్,ప్రధాన కార్యదర్శి గా రొట్టె శ్రీధర్, కోశాధికారి యం. డి. సమీర్ ఆర్.ఎం.పి పి.ఎం.పి వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై వ్యవసాయ పనిముట్లు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడుఎస్ఎంఏఎం పథకం ద్వారా మహిళా రైతులకు 50 శాతం రాయితీ కింద ప్రభుత్వం పనిముట్లను అందిస్తుందని మహిళా రైతుల సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఉమాపతి తెలిపారు బ్యాటరీ స్పేయర్లు నాలుగు పవర్ స్పెయార్లు ఐదు రోటో వేటర్లు 5 కల్టివేటర్లు రెండు సీడు ఫర్టిలైజర్ సీడ్ ఫర్టిలైజర్ డ్రీల్ వన్ అందుబాటులో ఉన్నాయన్నారు ఒక ట్రాక్టర్ డ్రోన్ పెద్దపెల్లి నియోజకవర్గం వారికి వర్తిస్తుందన్నారు కావలసిన రైతులు మండల వ్యవసాయ అధికారి ఉమాపతిని సంప్రదించాలన్నారు

## సమాచార హక్కు చట్టం ప్రజలకు ఓ వజ్రాయుధం లాంటి ఆయుధం



ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట ప్రజా ప్రయోజనాల కోసం పౌరుని హక్కులు భంగం కలిగినప్పుడు ఆ పౌరుని స్వేచ్ఛ కు అంతరాయం కలిగినప్పుడు సమాచార హక్కు చట్టం ఒక వజ్రాయుధం లాంటి ఆయుధం గా పని చేస్తుందని వరంగల్ జిల్లా సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి జిల్లా ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 వ సంవత్సరంలో ప్రారంభించడం జరిగిందని ఈ సమాచార హక్కు చట్టాన్ని ప్రజలందరూ సద్వినియోగ పరుచుకొని తద్వారా న్యాయం పొందగలరని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చెన్నారావుపేట మండల సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ నూతన కమిటీని త్వరలో వేయనున్నట్లు ఆసక్తి ఉన్నవారు జిల్లా అధ్యక్షుడికి గాని ప్రధాన కార్యదర్శి కి గాని ఫోన్ ద్వారా సంప్రదించి త్వరలోనే నూతన కమిటీ లో పాల్గొనవలసిందిగా వారు పిలుపునిచ్చారు. ఈ కమిటీని జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఎలిగండ్ల వెంకటేష్ ఆదేశాల మేరకు కొత్త కమిటీ నీ వేయనున్నట్లు ఆసక్తి గలవారు 8074149324, 8464096180 నెంబర్లకు ఫోన్ చేసి తెలుపగలరని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

# 37వ సారీ రక్తదానం చేసిన వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



వరంగల్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి - రామనీల దంపతులు పెద్ద కుమారుడు బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్ వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). రక్తదాన చైతన్య యుద్ధంలో నేను సైతం అంటూ స్వతంత్ర సమరయోధులు షహీద్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి పురస్కరించుకొని సంవేదన -2లో భాగంగా నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ ఆక్టివిటీస్ (నిఫా), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో మార్చి 23, 2025 తేదీ ఆదివారం రోజున యం.జి.యం హాస్పిటల్ వరంగల్ లో మెగా రక్తదాన శిబిరం లో నేను 37వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఆలకిద్దాం, ఆలోచిద్దాం, ఆచరిద్దాం, ఆదుకుందాం. జీవిస్తూ.. రక్తదానం చేద్దాం !, ప్రాణదానం కల్పిద్దాం !!, మరణిస్తూ.. నేత్రదానం చేద్దాం !, ఇద్దరి అందులకు చూపునిద్దాం !!, శరీరదానం చేద్దాం !, వైద్య విద్యకు తోడ్పడుదాం !! , " బ్రెయిన్ డెడ్ తో అవయవదానం చేసి అభాగ్యులకు ప్రాణం పోద్దాం !! ".రక్తదానం చెయ్యండి !, ప్రాణదాతలు అవ్వండి !! . నేను చేస్తున్న ఈ రక్తదాన చైతన్య యుద్ధ కార్యక్రమంలో భాగంగా మీ అందరి సహాయ సహకారాలతో గత 20 సంవత్సరాలు నుండి నేను స్వయంగా 37 సార్లు రక్తదానం చేయడం జరిగింది. తెలంగాణ ఆంధ్రప్రదేశ్ , కర్ణాటక , ఢిల్లీ హర్యానా ఈ 5 రాష్ట్రాలలో 1,00,000 మందికి పైగా రక్తదానం పై అవగాహన కల్పించడం జరిగింది. నేను ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారి కోసం, తలసేమియా వ్యాధి తో బాధపడుతున్న చిన్నారుల కోసం ఇప్పటివరకు 69 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగింది. వివిధ అత్యవసర సమయంలో ఉన్న వారికి రక్తదాతల అందరి సహకారంతో 18,035 మంది కీ ఉచితంగా రక్తం అందించడం జరిగింది. అదేవిధంగా (కోవిడ్ - 19) కరోన వ్యాధి సమయంలో ప్లాస్మాదానం పై అవగాహన కల్పించి, కరోన బారిన పడిన వారికి 235 మందికి ఉచితంగా ప్లాస్మా అందించడం జరిగింది. ఇప్పటి వరకు అవయవదానం పై 3 అవగాహన కార్యక్రమాలను కూడా నిర్వహించడం జరిగింది. నేను 37 సార్లు రక్తదానం చేసినందుకు గాను నా యొక్క గురువులు, వరంగల్ పోలీసు ఉన్నత అధికారులు, రాగంపేట గ్రామ ప్రజలు, నా యొక్క మిత్రులు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులు అభినందనలు తెలియజేశారు. నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, వరంగల్ పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులకు, నా యొక్క గురువులకు, నా యొక్క యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులకు , రక్తదాతలకు , నా యొక్క మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.



## వడగండ్లవానతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలే.

### బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గంట రాములు యాదవ్

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండలంలోని గోపరపల్లి గ్రామంలో, పర్యటించి ఆకాల వర్షాల కారణంగా నష్టపోయిన పంటలను మరియు స్థానిక నాయకులతో, రైతులతో కలిసి పరిశీలించిన ఓదెల మాజీ జడ్పీటీసీ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గంట రాములు యాదవ్ ఈ సందర్భంగా గంట రాములు యాదవ్ మాట్లాడుతూ..అకాల వర్షం ద్వారా పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండలంలోని గోపరపల్లె గ్రామంలో, గ్రామాల రైతుల వరి, మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని తక్షణమే పంట పొలాలతో పాటు మొక్కజొన్నను అంచనా వేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు కృషి చేయాలిఈ కార్యక్రమంలో రైతులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎలిగేడు దుకాణాల సముదాయాలు వేలంపాట

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు గ్రామపంచాయతీ వాణిజ్య వ్యాపార సముదాయాలను సోమవారం గ్రామపంచాయతీ ఆవరణంలో వేలం పాటలు నిర్వహించినట్లు స్పెషలాఫీసర్ తహసిల్దార్ బషీరుద్దీన్ తెలిపారు 9 షటర్లకు గాను 8 షటర్లకు డిపాజిట్ చెల్లించిన వారు వేలంలో పాల్గొని దుకాణ సముదాయాలను దక్కించుకున్నట్లు కార్యదర్శి అంజలి తెలిపారు తొమ్మిదో శేటరుకు ఎవరు డిపాజిట్ కట్టకపోవడంతో దాన్ని వేలంలో చేర్చలేదన్నారు

## రామాజీపేట గ్రామంలో నాటు తుపాకీ కలకలం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్




ప్రతినిదిజగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామాజీపేట గ్రామంలో సోమవారం ఇద్దరు అనుమానితులు గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా గ్రామస్తులు వివరాల కోసం నిలదీయగా వారి వద్ద నాటు తుపాకి,ఒక బుల్లెట్ గుర్తించడం అయినది అప్రమత్తమైన గ్రామస్తులు పోలీసులకు తెలియజేసి వారికి అప్పగించడం జరిగినది స్థానిక స్టేషన్ లో వారిని విచారించగాఉత్తరప్రదేశ్ కు చెందిన పవన్ మరియు సునీల్ అనే వ్యక్తులు బషీర్ పల్లె చింతలూరు గ్రామము నందు ఉంటూ లేబర్ పని చేసుకుని బతుకుతున్నారు. వారు కొద్దీ రోజుల క్రితం ఉత్తరప్రదేశ్ నుండి అక్రమముగా ఒక కంట్రీ మేడ్ తపంచా తీసుకొని వచ్చినారు. సునీల్ అట్టి తపంచాను రహస్యంగా ఎవరికైనా అమ్మమని పవన్కు అప్పగించి వెళ్ళిపోయినాడు. పవన్ సోమవారం రోజు రామాజీపేట్ గ్రామములో అట్టి దానిని అమ్ముదామని ప్రయత్నించుచుండగా గ్రామస్తుల సమాచారం మేరకు వెళ్లి పవన్ ను పట్టుకొని అతని వద్ద అక్రమముగా కలిగిఉన్న ఒక కంట్రీమేట్ తపంచా, ఒక లైవ్ రౌండ్ సీజ్ చేయనైనది అని రాయికల్ ఎస్సై తెలుపడం జరిగింది.




## తేబజారులను దక్కించుకున్న పల్లపు సురేష్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 24:మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన తైబజార్ వేలం దక్కించుకున్న సందర్భంగా వడ్డరి (వల్లెపు) సురేష్ ని శాలువాతో సన్మానం చేసిన తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ముద్దగాళ్ల లక్ష్మీనరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి వెంకటేష్, ముయ్యడి సింహం,గ్రామ పెద్దలు దుడువై అశోక్,రాజపేట బైరయ్య, మంగలి ప్రకాష్, దేవన బోయిన శంకర్, లస్కర్ గొండ స్వామి, దేవన బోయిన వెంకటేష్, కల్లూరి రాజు గొల్ల అంజనేయులు, సాయి, మంగలి యాదగిరి, మ్యాస మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొంతంపల్లిలో మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం.

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రముఖులు.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్ మార్చ్ 24:మెదక్ జిల్లా. శివంపేట మండలం,కొంతాన్ పల్లి గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతల కర్ణాకర్ రెడ్డి మరియు సికెఆర్ యూత్ సభ్యులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా చింతల కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ ఆ స్వామివారి ఆశీస్సులు అందరి పైన ఉండి అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.




## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి..

### ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్, జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తాలో ఏప్రిల్-21న సికింద్రాబాద్ లో తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ సమావేశం విజయవంతం చేయాలని రాష్ట్రవ్యాప్త చైతన్య యాత్రలో భాగంగా ఆదివారం జిల్లా కేంద్రనికి ఉద్యమకారుల చైతన్య బస్ యాత్ర చేరుకోగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా రాష్ట్ర చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాల రూపంలో ప్రభుత్వంపై ఒత్తిడి తేవడం జరిగింది అని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ఇచ్చినటువంటి హామీలను ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవలసినటువంటి పరిస్థితి ఉందని వారు తెలపడం జరిగింది.

వచ్చే నెల ఏప్రిల్ 21వ తేదీన జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ప్లీనరీ కార్యక్రమానికి జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో ఉద్యమకారులు హాజరై యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాం. ఈ యొక్క ప్లీనరీలో భవిష్యత్ కార్యక్రమాలకు వేదికగా మారబోతుంది కాబట్టి తప్పకుండా ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సినియర్ నాయకుల ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు




ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో మాజీ ఎంపీపీ దారం అది రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగ ఆనంద్ రెడ్డి, తాళ్ల హరినాథ్, కొండ బత్తిని అనిల్ కుమార్, బాలే శ్రీనివాస్,దూదేకుల సంఘం అధ్యక్షుడు వలి మొహమ్మద్, షాజహాన్, జమీల్, అజ్జు, సల్మాన్, అస్లాం, అసిఫ్, హరీఫ్, షేక్ అలీ, బాషుమియా, దర్వేష్, రజక్, షామిమ్ అక్తర్, అఖిల్, సయ్యద్, సమీర్,రఫిక్, సల్మాన్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి కళ్యాణం లో పాల్గొన్న మెదక్ మాజీ ఎమ్మెల్యే యం పద్మదేవేందర్ రెడ్డి



ప్రజాగొంతుక (పాపన్నపేట మార్చ్ 24)పాపన్నపేట మండలం తమ్మాయిపల్లి గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా నూతనంగా నిర్మించిన మల్లికార్జున స్వామి , కళ్యాణ మహోత్సవానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే యం. పద్మ దేవేందర్ రెడ్డి. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ ఛైర్మెన్ లావణ్య రెడ్డి మాజీ జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు తాడేపు సోములు, ఏడుపాయల దేవస్థానం మాజీ ఛైర్మెన్ బాలగౌడ్ , మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మెన్ పోలీస్ వెంకట్రాంరెడ్డి రెడ్డి, మండల మాజీ సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు జగన్, మాజీ ఎంపీపీ దుర్గయ్య,తాజా మాజీ సర్పంచ్ లు శ్రీనాథ్ లింగారెడ్డి, మల్లేశం, గ్రామ అధ్యక్షులు సుభాష్ రెడ్డి, నాయకులు అనిల్ రెడ్డి, శ్రీశైలం, సాయిలు, మనోహర్, రాజు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.